జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 29 విశాఖపట్నం శుక్రవారం 07 అక్టోబరు 2022 8 పేజీలు వెల : 5.00

# ఈ ఏడాది వసూళ్లు బేష్..

## ఆదాయాలను సమకూరుస్తున్న శాఖలపై సీఎం సమీక్ష



అమరావతి,ప్రజాపాలన ప్రతినిధి: క్యాంపు కార్యాలయంలో ఆదాయాలనుసమకూరుస్తున్న శాఖలపై సీఎం వైయస్.జగన్ సమీక్ష..ఉపముఖ్యమంత్రి (ఎక్సైజ్ శాఖ ) కె నారాయణస్వామి, విద్యుత్, అటవీ పర్యావరణ, భూగర్భ గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ సమీర్ శర్మ, అటవీపర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ స్పెషల్ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, ఎక్సైజ్ శాఖ స్పెషల్ సీఎస్ రజత్ భార్గవ, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ వై మధుసూధన్‌రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, కమర్షియల్ టాక్స్ చీఫ్ కమిషనర్ గిరిజా శంకర్, ఇతర ఉన్నతాధికారులు హాజరు.

రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో ఆదాయాల ప్రగతి ఆశాజనకంగా ఉందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. 94.47శాతం లక్ష్యం చేరుకున్నట్టు వెల్లడించారు.దేశ సగటుతో పోలిస్తే రాష్ట్రంలో అధికంగా జీఎస్టీ వసూళ్లు ఉన్నాయన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆదాయ ఆర్జన శాఖలపై ముఖ్యమంత్రి జగన్ సమీక్ష నిర్వహించారు. పన్ను వసూళ్లలో లీకేజీలను అరికట్టడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం అధికారులకు సూచించారు. పారదర్శక, సులభతర విధానాల ద్వారా చెల్లింపుదారులకు సౌలభ్యంగా ఉండాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శక, సులభతర విధానాలపై కమిటీని సీఎం ఏర్పాటు చేశారు. నాటు సారా తయారీయే వృత్తిగా ఉన్న వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపించాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు పొందిన లీజుదారులు మైనింగ్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వారికేమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రవాణాశాఖలో ఆదాయాల పెంపుపై చర్యలు తీసుకోవాలన్నారు.

# పార్స్ షాడో క్యాబినెట్ లో ఖరారైన మంత్రివర్గం...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ):విభిన్న కార్యక్రమాలను నిర్వహిస్తూ బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకెళ్తున్న పూలే అంబేడ్కర్ రాజ్యాధికా సమితి ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం షాడో క్యాబినెట్ లో మినిస్టర్స్ గా పనిచేసే వారు ఎంపికయ్యారు.

పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు వారి వివరాలను ప్రకటించారు.

1.గూడూరు సీతామాలక్ష్మి ,2.గురజాల శ్రీనివాసరావు ,3.నమ్మి అప్పారావు యాదవ్ ,4.పి పరమశివం ,5.కటికల రవికుమార్ ,6 రత్నశ్రీ ,7.కమర్జహ ,8 కె వి ప్రసాద్ ,9.కే ప్రసాద్ రావు ,10.ఏ పున్నారావు ,11.ఎన్ బాబురావు ,12.బీసీ రెడ్డి అప్ప,13. విజయ్ కుమార్ ,14 పిల్లి రాజు ,15 దాన గౌడ్ ,16.అశోక్ సామ్రాట్ , 17.విజయ్ కుమార్ ఒంగోలు లను మంత్రులుగా ఎన్నుకుని వారికి కేటాయించిన శాఖల గురించి అవగాహన పెంచుకుంటూ ,ప్రస్తుతం ఆ శాఖలో జరుగుతున్న తప్పిదాలను ప్రజలకు తెలియజేస్తూ ,ఆ శాఖకు సంబంధించి మన ఆశయాలను తెలియజేయాలని ఆయన షాడో క్యాబినెట్ లో నూతనంగా మంత్రులు గా బాధ్యత లు నిర్వర్తించబోయే వారికి సూచించారు.అదేవిధంగా పార్స్ నిర్మాణాన్ని ఎం ఎ ఎం సూత్రాన్ని అనుసరించి బలోపేతం చేయాలని,ఒక్కొక్కరు ఏడు నియోజకవర్గాల్లో పని చేయాలని,ప్రతివారం రిపోర్ట్స్ తో మీటింగ్ కి హాజరవ్వాలని ఆయన తెలిపారు.

## సూర్యలంక బీచ్ ఘటనపై చంద్రబాబు తీవ్ర విచారం



గుంటూరు: బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ లో గల్లంతైన ఆరుగురు యువకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బీచ్ లో విహారానికి వెళ్లి విజయవాడ సింగ్ నగర్ కు చెందిన యువకులు మృతి చెందిన ఘటన తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. మృతులంతా పేద కుటుంబాలకు చెందినవారని పేర్కొన్నారు. చేతికి అందివస్తారనుకున్న పిల్లలను కోల్పోయిన ఆ కుటుంబాలకు అపార నష్టం జరిగిందని వివరించారు. పండుగవేళ బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు వెల్లడించారు. పర్యాటక కేంద్రాల వద్ద ప్రభుత్వం తగు రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. అలాగే, మృతుల కుటుంబాలను ఉదారంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



## బీఆర్ఎస్ పార్టీపై స్పందించిన బొత్స..

అమరావతి : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని ప్రకటించడం ఇప్పుడు ఏపీలో చర్చనీయాంశమైంది. వచ్చే ఏడాది జనవరిలో విజయవాడలో కేసీఆర్ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయబోతున్నారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. దీనిపై మంత్రి బొత్స సత్యనారాయణ స్పందిస్తూ.. ఏపీలో ఉన్న వివిధ పార్టీల మాదిరే బీఆర్ఎస్ కూడా ఒక పార్టీగా ఉంటుందన్నారు. ఏపీలో ఎన్ని పార్టీలు ఉంటే వైసీపీకి అంత మంచిదని అన్నారు. ఎన్ని పార్టీలు ఉన్నా వైసీపీ సంక్షేమ పథకాలే మాకు బలం అన్నారు.

# సంక్రాంతికి ఏపీలో కేసీఆర్ భారీ బహిరంగ సభ..!




హైదరాబాద్, :ఏపీలో భారీ బహిరంగ సభని ఏర్పాటు చేయనున్నారు తెలంగాణ సీఎం కేసీఆర్. జాతీయ పార్టీ ఏర్పాటు తర్వాత సంక్రాంతి పర్వదినాన భారీ బహిరంగసభని ఏర్పాటు చేయనున్నారు. ఏపీ రాష్ట్రానికి చెందిన పలువురు నేతలతో ఇప్పటికే టీఆర్ఎస్ నేతలు టచ్ లో ఉన్నారు. కేసీఆర్ జాతీయ పార్టీకి మద్దతు తెలిపేందుకు కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి, తమిళనాడుకు చెందిన వీసీకే చీఫ్ తిరుమలవలన్ హైద్రాబాద్ కు వచ్చారు. ఈ ఏడాది డిసెంబర్ 9వ తేదీన ఢిల్లీ వేదికగా బహిరంగ సభ ఏర్పాటు చేయాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ సభ ద్వారా ఉత్తరాదిన తమ పార్టీ వాణిని విన్పించనున్నారు కేసీఆర్. ఈ సభ ముగిసిన తర్వాత సంక్రాంతికి కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా జరుపుకుంటారు. ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారు కూడా సంక్రాంతికి తమ స్వగ్రామాలకు వస్తారు. ఏపీలో సభ నిర్వహణకు ఇదే సరైన సమయమని టీఆర్ఎస్ చీఫ్ భావిస్తున్నారు. గుంటూరు, విజయవాడలలో ఏదో ఒక చోట బహిరంగ సభ ఏర్పాటు చేయాలనికేసీఆర్ భావిస్తున్నారు.గతంలో టీడీపీలో కీలకంగా పనిచేసి ప్రస్తుతం టీఆర్ఎస్ క్రియాశీలకంగా ఉన్న తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్ రావు వంటి నేతలు ఏపీకి చెందిన కొందరు నేతలతో టచ్ లోకి వెళ్లినట్టుగా సమాచారం.ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో కాంగ్రెస్ లో కీలకంగా వ్యవహరించి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్న నేతలతో పాటు ఇతరులతో కూడా కేసీఆర్ టీమ్ చర్చలు జరుపుతుంది. ఏపీలోని ఇతర పార్టీల్లోని అసంతృప్తులతో కూడ టీఆర్ఎస్ ప్రతినిధులు టచ్ లోకి వెళ్లే అవకాశం ఉంది. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని కేసీఆర్ భావిస్తున్నారు.దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ బలాన్ని పెంచుకోవాలని గులాబీ దళపతి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఏపీలో కూడా తమ పార్టీని విస్తరించాలని తలపెట్టారు.

## శ్రీశైలం ఘాట్‌లో విరిగిపడిన కొండచరియలు



ఒంగోలు, : ఏపీలోని ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల – శ్రీశైలం ఘాట్ రోడ్డులో కొండచరియలు విరిగిపడ్డాయి. గురువారం తెల్లవారుజాము నుంచి విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు కొండ చరియలు స్వల్పంగా విరిగిపడ్డాయి. అయితే ఆ సమయంలో ఆ ప్రాంతంలో ప్రయాణికులు లేక పోవడం తో ప్రమాదం తపోయింది. ఈ ఘాట్ రోడ్డు ద్వారా ప్రతిరోజూ శ్రీశైలానికి వందల సంఖ్యలో వాహనాల్లో భక్తులు వెళుంటారు. దీంతో ఘాట్ రోడ్డుపై కొండచరియలు విరిగిపడి ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

## అటవీ భూముల కబ్జాపై ఆరోపణలు అవాస్తవం.. మంత్రి పెద్దిరెడ్డి



అమరావతి : అటవీ భూముల కబ్జాపై ఆరోపణలు అవాస్తవమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. అటవీ భూముల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వివాదాస్పద 10వేల ఎకరాలపై విచారణ జరుగుతోందన్నారు. అటవీ, రెవెన్యూ శాఖ అధికారులతో జాయింట్ సర్వే కొనసాగుతోందన్నారు. అటవీ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఏపీలోకి ఏ పార్టీ అయినా రావొచ్చు.. సజ్జల




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి ఏ పార్టీ అయినా రావొచ్చని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ% ప్రజల్లో తమకు పాజిటివ్ ఇంపాక్టే ఉందన్నారు. కొత్త పార్టీలు రావడం సహజమన్నారు. ప్రజా అజెండాతో పార్టీలు వచ్చి పనిచేస్తే జనానికి మంచిదన్నారు. చివరకు తేల్సాల్చింది ప్రజలేనన్నారు. కొత్త పార్టీల గురించి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాము ఆటగాళ్లమని, తమ గేమ్స్ రూల్స్ ప్రజా అజెండా మేరకే ఉంటాయన్నారు.

## యువత మద్దతు నాకుంది.. సంతోషం: శశిథరూర్



న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ పార్టీ జాతీయ అధ్యక్ష పదవి కోసం జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వివిధ రాష్ట్రాలకు వెళ్లి పార్టీ నేతల మద్దతు కూడగడుతున్నారు. ఈ క్రమంలో గురువారం ఆయన కేరళలో మీడియాతో మాట్లాడారు. పార్టీలోని యువత మద్దతు చూస్తుంటే తనకు చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు.అయితే, పార్టీలోని యువతగానీ, సీనియర్‌లుగానీ ఎవరు మద్దతిచ్చినా పోగొట్టుకోనని, అందరి మద్దతు అవసరమని థరూర్ వ్యాఖ్యానించారు. దేశాన్ని ముందుకు నడిపించగల పునరుత్తేజిత కాంగ్రెస్‌ను తయారుచేసే లక్ష్యంతో జరుగుతున్న ఈ సాహసోపేత ప్రయత్నంలో.. ప్రతి ఒక్కరిని కలుపుకపోవడం అవసరమని ఆయన అన్నారు.



# జీజీహెచ్‌కు భారీ విరాళం

**20 కోట్ల ఆస్తి ఆస్పత్రికి అమెరికాలో స్థిరపడిన గుంటూరు వైద్యురాలు డాక్టర్ ఉమా గవిని ఔదార్యం వారసులు లేరు.. ఇటీవలే భర్త కూడా మృతి.. దీంతో తాను చదివిన జీజీహెచ్‌కు భారీవిరాళం**



ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు (మెడికల్) అక్టోబరు 5: యాభైఏళ్ళుగా కష్టపడి కూడబెట్టిన తన యావదాస్తినీ తృణప్రాయంగా దానం చేసేశారు ఒక మహిళా వైద్యురాలు. కర్ణుడి దానగుణాన్ని వర్ణించిన మహాభారత ఘట్టాన్ని ఆధునిక భారతంలో గొప్పగా ఆవిష్కరించారు. భర్త మూడేళ్ల కిందట మృతి చెందటం, వారసులు లేకపోవడంతో డాక్టర్ ఉమ గవిని తన ఆస్తినంతా గుంటూరు జీజీహెచ్‌కు ఇచ్చేశారు. చివరికి బ్యాంక్ బ్యాలెన్స్ కూడా మిగుల్చుకోలేదు. మొత్తం రూ.20 కోట్ల ఆస్తిని జీజీహెచ్‌లో కొత్తగా నిర్మిస్తున్న మాతా శిశు సంక్షేమ భవనానికి విరాళంగా ప్రకటించారు. గుంటూరు జిల్లాకు చెందిన ఉమా ప్రస్తుతం అమెరికాలో ఇమ్యునాలజిస్ట్, ఎలర్జీ స్పెషలిస్టగా పనిచేస్తున్నారు. ఆమె గుంటూరు వైద్య కళాశాలలో 1965లో మెడిసిన్ చేశారు. అనంతరం ఉన్నతవిద్య పూర్తి చేసి నాలుగు దశాబ్దాల కిందట అమెరికా వెళ్లి.. స్పెషలిస్ట్ డాక్టర్‌గా అక్కడే స్థిరపడ్డారు. గత నెలలో డల్లాస్‌లో జరిగిన గుంటూరు వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం, ఉత్తర అమెరికా (జింకానా) 17వ రీ యూనియన్ సమావేశాల్లో ఉమా పాల్గొన్నారు. తాను మెడిసిన్ చేసిన జీజీహెచ్‌కు భారీ విరాళం ఇవ్వాలన్న నిర్ణయాన్ని ఆమె అక్కడి వేదిక మీదే ప్రకటించారు. ఆస్తిలో 80 శాతం, 90 శాతం దానంచేసే పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు అమెరికాలో కనిపిస్తారు. అలాచూస్తే... ఉమా ఔదార్యం వారిని కూడా మించిపోయింది. చేతిలో డాలర్ కూడా దాచుకోకుండా తన తరపున, తన భర్త తరపున వచ్చిన ఆస్థి మొత్తాన్ని ఇచ్చేశారు. కాగా, ఉమా 2008లో 'జింకానా' అధ్యక్షురాలిగా సేవలందించారు. ఆమె అందించిన విరాళంతో నిర్మాణం అవుతున్న జీజీహెచ్‌లోని ఎంసీహెచ్ బ్లాక్‌కు ఆమె పేరును పెడతామని జింకానా సభ్యులు సూచించారు. ఈ ప్రతిపాదనను ఆమె సున్నితంగా తోసిపుచ్చారు.లి చివరికి డాక్టర్ ఉమా భర్త.. డాక్టర్ కానూరి రామచంద్రరావు పేరును ఈ బ్లాక్‌ను పెట్టాలని నిర్ణయించారు. డాక్టర్ కానూరి రామచంద్రరావు కర్ణాటకలోని గుల్బర్గాలో మెడిసిన్ చేసి, ఎనస్థటిస్టగా సేవలు అందించారు. మూడేళ్ల కిందట ఆయన మృతి చెందారు.

**సహ వైద్యుల్లోనూ స్ఫూర్తి...**

జింకానా రీ యూనియన్ సమావేశాల్లో డాక్టర్ ఉమా గవిని రగిల్చిన స్ఫూర్తితో ఇతర వైద్యులు సైతం ముందుకు వచ్చారు. డాక్టర్ మొవ్వా వెంకటేశ్వర్లు తన వంతుగా రూ.20 కోట్లు, డాక్టర్ సూరపనేని కృష్ణప్రసాద్, షీలా దంపతులు రూ.8 కోట్లు, తేళ్ల నళిని, వెంకట్ దంపతులు రూ.8 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించారు. మరికొంతమంది పూర్వ విద్యార్థులు కూడా విరాళాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు.

# చైతన్య దీప్తి గూడూరి సీతామహాలక్ష్మి



ప్రజాపాలన ప్రతినిధి: మేము చిన్నప్పుడు విన్నపేరు 'హేతువాద లక్ష్మి'. ఆమె హేతువాద వుద్యమం నుంచి కారంచేడు మీదుగా అనేక ప్రజా వుద్యమాలలో మగవాళ్ళతో సమానంగా రాత్రనక, పగలనక కాలికి బలపం కట్టుకుని తిరిగే మనిషని విని హేతువాద లక్ష్మి గారిని చూడాలని అనుకునేదాన్ని. తర్వాత కొన్నాళ్ళకు తెలిసింది ఆమె శరీర దానం, అవయవ దానం అనే మహత్తర వుద్యమాన్ని నడుపుతున్నారని. అలాగే సావిత్రీబాయి పూలే చారిటబుల్ ట్రస్ట్ నడుపుతూ అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారని తెలిసింది. గూడూరు సీతామహాలక్ష్మి గారిని 2010 లో మా యూనివర్సిటీ లోనే చూశాను. ఆమెని ఒకసారి సావిత్రీబాయి పూలే మీద మాట్లాడడానికి నేను నాగార్జునా యూనివర్సిటీకి పిలవడం, అలాగే ఆమె నన్ను విశాఖపట్నం సావిత్రీబాయి పూలే జయంతి కార్యక్రమానికి పిలవడం అలా మా యిద్దరి మధ్యన భావ సారూవ్యత ఏర్పడింది. సీతా మహాలక్ష్మి గారి వుద్యమం నిజానికి అనితర సాధ్యం. మూఢనమ్మకాలు, మత మౌఢ్యం పెచ్చుమీరిపోతున్న ప్రస్తుత తరుణంలో చనిపోయిన తర్వాత తమ అవయవాలు లేదా మొత్తం శరీరాన్ని వైద్య పరిశోధనకు యివ్వడంపై సమాజంలో చైతన్యం కలిగిస్తూ ప్రచారం చెయ్యడం, ఒప్పించడం మామూలు విషయం కాదు. అలాగే చనిపోయిన వ్యక్తి, లేదా బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలు మరొకరికి ఇప్పించి వారికి ప్రాణ దానం చేయడం అనేది కూడా పెద్ద విషయం. ఈ కష్టరమైన పనిని సేతామహాలక్ష్మి గారు, ఆమె మిత్రులు, సహచరులు యెంతో నిబద్ధతతో చెయ్యడం చూస్తున్నాం. కారంచేడు దళితుల వూచకోత సందర్భంగా పెద్దయెత్తున జరిగిన ప్రజా ఉద్యమంలో స్త్రీలు బాధితులుగా తప్ప ఉద్యమకారులుగా లేరు. అటువంటి స్థితిలో సీతామహాలక్ష్మి గారు బాధితుల తరపున కారంచేడు బాదిత శిబిరం నుంచి హైదరాబాద్ ముఖ్యమంత్రి యింటిముందు జరిగిన ధర్నాల వరకూ ఆమె ముందుండి పోరాడారు. బాదిత స్త్రీలను పోరాటం వైపు సమీకరించారు. అలాగే హేతువాద వుద్యమంలో కూడా అందరూ పురుషులే వున్న సందర్భంలో ఆమె గొప్ప చొరవతో ఆ ఉద్యమంలో పాల్గొనారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పధం పెంపొందించడానికి జరిగే కార్యక్రమాలలో క్రియాశీలకంగా పనిచేశారు. 'హేతువాద లక్ష్మి'గా అవయవ దానం శరీర దానంలపై అవగాహన కలిగించే ఉద్యమకారిణి, సీతమహాలక్ష్మిగా, సావిత్రీబాయి పూలే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలిగా అనేక పనులు ఒంటిచేత్తో నిర్వహిస్తున్న సీతామహాలక్ష్మి గారు అరుదైన వ్యక్తి. తాను నమ్మి ఆచరించే సామాజిక విప్లవోద్యమాన్ని గత నలభై సంవత్సరాలుగా ముందుకు తీసుకెళ్తున్న ఆమె సావిత్రీబాయి పూలేకి నిఖార్సైన వారసురాలు. ఒక పక్క ప్రభుత్వ వుద్యోగిగా వుంటూ సమాజాన్ని చైతన్యవంతంచేసే ఈ బృహత్ కార్యాలు చిరునవ్వుతో చేస్తున్న సీతామహాలక్ష్మి గారు వెలుతురు దివ్వె. ఆమె స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసి తన కార్యక్షేత్రంలో మరింత చురుకుగా పాల్గొనాలనుకోవడం గొప్ప విషయం. అది ఆమె కార్యాచరణకు కొనసాగింపు అనుకోవాలి. నిరంతరం రగిలే అగ్ని సీతామహాలక్ష్మి గారికి హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు... అంతరాలు లేని సమాజం రావాలని కోరుకునే చైతన్య దీప్తి సీతామహాలక్ష్మి గారికి అభినందనలు...



**ప్రొఫెసర్. చల్లపల్లి స్వరూపరాణి**
**డీన్, ఫాకల్టీ ఆఫ్ హ్యూమానిటీస్,**
**ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ**
**గుంటూరు.**

# మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ప్రజాపాలన ప్రతినిధి: కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలంలోని, ఆలమూరు టౌన్, కొత్తూరు సెంటర్ మదర్ దేరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం ఎంతో హర్షించదగ్గ విషయమని సంస్థ గౌరవ అధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహీత చల్లా ప్రభాకర్ రావు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సంస్థలో పలువురు విద్యార్థులు మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొందుతూ, సీనియర్ గ్రౌండ్ మాస్టర్ ప్రముఖ కోచ్ అబ్బులు ఆధ్వర్యంలో గొప్పగా శిక్షణ పొంది, సరైన నైపుణ్యంతో రాటుదేలి, రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం, గొప్ప ప్రతిభ కనబరిచారని, కష్టపడితే సాధించలేనిది ఏమీ లేదంటూ, సరైన ప్రతిభ కనబరిచి తమ సత్తాను నిరూపించిన కిక్ బాక్సింగ్ కొత్తూరు సెంటర్ మదర్ తెరిసా అకాడమీ విద్యార్థిలకు జాతీయ అవార్డు గ్రహీత చల్లా ప్రభాకర్ రావు ఈ సంస్థకు ఎంతో గొప్పగా అన్ని విధాలుగా సహకారాలు అందించడవే కాకుండా, కిక్ బాక్సింగ్ కరాటే పరికరాలకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సంస్థలో కరాటే విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు, సీనియర్ గ్రౌండ్ మాస్టర్ అబ్బులు సహకారంతో, ప్రతిరోజు క్రమం తప్పకుండా విద్యార్థిని విద్యార్థులు ట్రైనింగ్ ను కూడా సమీక్షిస్తూ, మదర్ తెరిసా అకాడమీని ఎంతో గొప్పగా ముందుకు తీసుకు వెళుతూ ఉన్న, టీ. అబ్బులు గ్రాండ్ మాస్టర్ వారి సేవలను కూడా చల్లా ప్రభాకరరావు ఈ సందర్భంగా కొనియాడారు. మదర్ తెరిసా అకాడమీ డైరెక్టర్ అబ్బులు మాట్లాడుతూ తమ సంస్థకు ఎన్నో రకాలుగా సహకారాలు అందిస్తున్న ప్రముఖ నాయకులు, గొప్ప సేవా తత్పరులు, ప్రముఖ మానవతావాది చల్లా ప్రభాకర్ రావు వారి సహకారాన్ని ఎంతో గొప్పగా అందించటం,వారి సేవలు మరువలేనివని, వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానని, ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ అబ్బులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ టోర్నమెంట్ పోటీలో పాల్గొన్న ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు బాలిక విభాగంలో కొండేటి నీలిమ, మద్ద వీరవేణి, బాలురు విభాగంలో ఖండవిల్లి మహిమకర్, బుంగా అశ్విన్, మెరుపే సత్య కాంత్, యు రితీఫ్, పోతుల దేవేంద్ర, జే ప్రణీత్, జె. సుభాష్, మద్దా వేణు, జి నిఖిల్ విద్యార్థులను, ప్రముఖ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చల్లా నానాజీ, సీనియర్ కుంఫు మాస్టర్ వెంకటరెడ్డి, నార్గాని చంద్రకుమార్, కే సత్తిబాబు, కోచ్ టి లక్ష్మి, సందీప్ కిరణ్ తదితరులు విద్యార్థులను అభినందించినారు.

# దసరా శరన్నవరాత్రులు చివరి రోజున దుర్గమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు....



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: : దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు - చంద్రబాబు దంపతులను ఆశీర్వదించిన వేద పండి తులు. ఈవో భ్రమరాంబ వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు- మీడియా పాయింట్ లో చంద్రబాబు మాట్లాడుతూ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు - రాష్ట్రాన్ని కాపాడాల ని అమ్మవారిని ప్రార్థించా - టీడీపీ హయాంలో రూ.150 కోట్లతో ఇంద్రకీలాద్రిపై వసతులు కల్పించాం - దుర్గమ్మ సాక్షిగా అమరావతే రాజ ధానిగా అన్ని పార్టీలు ఆమోదిం చాయి - ఆనాడు వైసీపీ కూడా అమరావతి రాజధా నికి మద్దతిచ్చిం ది - రాజధాని అనే ది ప్రజల సంక ల్పం - అమరావతి పై వైసీపీ నేత లు రోజుకో మాట మాట్లాడడం సరికాదు.మాటతప్పడం మంచి పద్ధతికాదు.. మాటతప్పేవా రిని అమ్మవారు ఉపేక్షించరు : టీడీ పీ అధినేత చంద్రబాబు అన్నారు.

## ఏపి సియస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ పర్మనెంట్ మెంబర్‌గా ఆపస్



ప్రజాపాలన ప్రతినిధి: 1982 లో స్థాపించబడి 1984 లో రిజిష్టర్ కాబడి 2004 లో ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం( ఆపస్) కు ప్రభుత్వ ఉత్తర్వులు 103,104 ద్వారా ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్( ఏపి సి యస్ జె యస్ సి) లో శాశ్వత సభ్యత్వం కల్పించిందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ శ్రావణ్ కుమార్ ఎస్ బాలాజీ లు తెలిపారు ఈ సభ్యత్వం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన విధాన పరమైన నిర్ణయాల్లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘంకు భాగస్వామ్యం కల్పించినట్లు అవుతుందని ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై యస్ జగన్ మోహన్ రెడ్డి గారికి, ప్రభుత్వ సలహాదారు శ్రీ సజ్జల రామకృష్ణా రెడ్డి గారికి, విద్యాశాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ గారికి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శ్రీ సమీర్ శర్మ గారికి, ముఖ్యమంత్రి గారి ముఖ్య కార్యదర్శి శ్రీ జవహర్ రెడ్డి గారికి , జి ఏ డి సెక్రటరీ శ్రీ పోలా భాస్కర్ గారికి, సహకరించిన ఏపీ జిఇఏ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కె ఆర్ సూర్య నారాయణ గారికి,ఇంకా వివిధ స్థాయిల్లో అనేక విధాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సిహెచ్ శ్రావణ్ కుమార్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ బాలాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం.

## భక్తుల భుజస్కంధాలపై మోసే కందనాతి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ప్రభోత్సవం ప్రత్యేకం



ఎమ్మిగనూరుప్రజాపాలన ప్రతినిధి: ఎక్కడైనా పర్వదినాలు వచ్చాయంటే దేవుని రథోత్సవములను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో రెండు వైపులా గొలుసులు కట్టి లాగుతారు.కానీ కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు మండల పరిధిలోని కందనాతి గ్రామంలో కొండ గుహలో వెలసినశ్రీ శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ప్రభోత్సవం ప్రత్యేకం.ప్రతి సంవత్సరం దసరా పర్వదినం వచ్చిందంటే చాలు కందనాతి గ్రామంలో జరిగే ప్రభోత్సవము చూడటా నికి చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలు భారీ ఎత్తున పాల్గొంటారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పండుగ ఉత్సవాలులో ఈరోజు శ్రీశ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి కళ్యాణంను పురస్కరించుకుని కందనాతి, మసీదుపురం, మసుమాన్ దొడ్డి,వెంకటగిరి నాలుగు గ్రామాల మీదుగా స్వామి వారికి పారువేట పల్లకీసేవ నిర్వహించామని,అనంతరం స్వామి వారి సన్నిధి నుండి అదే నాలుగు గ్రామాల భక్తులు ఒకో గ్రామం వారు ఒకో కొమ్ము మాదిరిగా నాలుగు గ్రామాల భక్తులు అత్యంత నిష్టలతో తమ భుజస్కంధాలపై మోస్తూ కొండపై నుండి కొండ కింద ఉన్న జమ్మి వృక్షం వరకు నామస్మరణతో మోసుకొనివచ్చి అక్కడ పూజ నిర్వహించి,అనంతరం మళ్ళీ స్వామి వారి సన్నిధికి అదే భుజస్కంధాలపై మోస్తూ పోతారని, ఈక్రమంలో ప్రభోత్సవం ఈగ్రామం వైపు పడుతుందో ఆగ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉంటుందని రైతుల నమ్మకం అని తెలిపారు.

## మునుగోడు టికెట్ బూర నర్సయ్యగౌడ్ కు ఇవ్వాలి



హన్మకొండ జిల్లా: ప్రజాపాలన ప్రతినిధి: బారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జన్మించిన జిల్లా ముల్కనూర్ అమరవీరుల చౌరస్తాలో... మునుగోడు టికెట్ బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకులు బూర నర్సయ్య గౌడ్ కు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిడిశెట్టి రాజు డిమాండ్ చేశారు. బీసీల బలం ఉన్న నేత బూర నర్సయ్య గౌడ్ గెలుపు దిశగా మునుగోడు సర్వేలు చెబుతున్నాయని రాజు అన్నారు. బీసీల శాతం ఎక్కువగా ఉండటం ద్వారా బూర నర్సయ్య గౌడ్ గెలుపు సులభం అవుతుంది. కావున టీఆర్ఎస్ టికెట్ కేటాయించినట్ల అయితే పలు కుల బీసీ సంఘాల ప్రజలు మద్దతుగా నిలబడి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించుకుంటారని రాజు పేర్కొన్నారు. ఇప్పటికైనా తెరాస ప్రభుత్వం స్పందించి జనాభా ప్రాతిపదికన గౌడ్ కులం 30% ఉన్నట్లు వివరించారు. బూర నర్సయ్య గౌడ్ మచ్చ లేని రాజకీయ నాయకులు ఎలాంటి స్వార్థం లేని మనిషి అలాంటి వ్యక్తికి నియోజకవర్గంలోని ప్రజల్లో మంచి పట్టున్న ఉన్న వ్యక్తిగా ఎంపీగా ఉన్నప్పుడు భువనగిరి పార్లమెంట్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆయనదేనని తెలిపారు. తక్షణమే బూర నర్సయ్య గౌడ్ కు టికెట్ కేటాయించాలని తెరాస ప్రభుత్వంకు రాజు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనీల్ కుమార్ గౌడ్, అంబేడ్కర్ నవ నిర్మాణ సమితి సభ్యులు మాట్ల చిరంజీవి ,గంగాధర్ రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి



మాచవరం ప్రజాపాలన ప్రతినిధి: పిన్నెల్లి గ్రామంలో కొద్దిసేపటి గతం పిడుగు పడింది ఈ పిడుగు పడిన సంఘటనలో పిన్నెల్లి గ్రామానికి చెందిన మోతాదు మహంకాళి వీర్లంకయ్య కుమారుడు మహంకాళి చంద్రశేఖర్ 42 సంవత్సరాలు అక్కడికక్కడే మృతి చెందాడు కొద్ది దూరంలో ఉన్న వీరి బంధువులకు మెరుపులకు తీవ్ర గాయాలయ్యాయి వీరిని హుటాహుటిన 108 వాహనం ద్వారా పిడుగురాళ్ల వైద్యశాలకు తరలించారు మృతుడు చంద్రశేఖర్ కి భార్య పిల్లలు ఉన్నారు దీంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## బుద్ధ విహార లో ధర్మ దీక్ష మహోత్సవం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి : : బుద్ధ విహార ధర్మ దీక్ష మహోత్సవం బుద్ధిని కంచు విగ్రహం నాకు ముందుగా అతిథులు డా.వీ రాజేంద్ర ప్రసాద్ , వీ.వీ.దుర్గ రావు భీమ్ సేన్ వార్ వారు పుష్పాంజలి ఘటించారు.బోర వేణుగోపాల్ గౌతం కాకరపొలరావు త్రీశరణ,పంచశీల చేపించరు బుద్ధ విహార ఆర్గనైజర్ సెక్రటరీ పెయ్యిల సిద్ధార్థ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాగ జాతి ప్రజలకు కేంద్రమైన నాగపూర్ లో ఆరు లక్షల మంది తో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని,మహాపురుషుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇందుకు ప్రతితగా ప్రతి సంవత్సరము సామ్రాట్ అశోక్ విజయదశమినాడు ప్రపంచ దేశంలో ఉన్నటువంటి దళితులు,ఆదివాసీలు,బీసీలు మైనార్టీలు దీక్ష భూమిని సందర్శించడం జరుగుతుంది అని చేప్పరు జై భీమ్ యూత్ అధ్యక్షులు యూ.వీ.రావు మాట్లాడుతూ బౌధం ప్రపంచ శాంతి కి శరణ్యం అని చేప్పరు.ఈ కార్యక్రమం లో బుద్ధ విహార కార్యవర్గం ఆనంద రావు, టీ.చైతన్య,సత్య శీల,ధర్మరావు, కాకర రాజు,జై భీమ్ యూత్ కార్యవర్గం ఉదయ్ కుమార్, వికాస్ మంత్రి ,రమ్మయ్య,షణ్ముఖ,కుశాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆయుధ పూజ నిర్వహించిన ప్రకాశం జిల్లా, బాపట్ల జిల్లా ఎస్పీ దంపతులు



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఒంగోలులోని జిల్లా పోలీస్ కార్యాలయంలో దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో పోలీసు ఆయుధాలు, వాహనాలకు ఎస్పీ పతి సమేతంగా పూజలు నిర్వహించారు. దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, చెడుపై విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ రోజున ఆనవాయితీగా చేయు ఆయుధపూజను దంపతులైన ప్రకాశం, బాపట్ల జిల్లా ఎస్పీ లు మలిక గర్గ్ ఐపిఎస్, వకుల్ జిందాల్ ఐపిఎస్ తెలుగు సంప్రదాయక దుస్తులు ధరించి వేద మంత్రాల నడుమ నిష్టతో, శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలతో పాటు మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలోని వివిధ రకాల పోలీసు వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.దంపతులైన జిల్లాల ఎస్పీలు శ్రీమతి మలిక గర్గ్ ఐపిఎస్ , వకుల్ జిందాల్ ఐపీఎస్ .ప్రకాశం, బాపట్ల జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బంది మరియు ప్రజలకు, యావన్మందికి విజయదశమి శుభాకాంక్షలుతెలియచేసినారు. ఈసందర్భంగాఎస్పీ మాట్లాడుతూ మనసంస్కృతి,సంప్రదాయాలు పర్వదినాల వేళ నిర్వహించేకార్యక్రమాలలో గొప్ప సందేశంఉంటుందన్నారు. మన జీవనానికి అవసరమైన వ్యవసాయ పనిముట్లు, వస్తువులు, ఆయుధాలను దైవంగా భావిస్తూ పూజించడం కృతజ్ఞతాభావాన్ని సూచిస్తుందన్నారు. శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని, విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికీ సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు.ఆయుధ పూజ అనేది భద్రతా దళాలకు అత్యంత ముఖ్యమైన పండగని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది సఫలీకృతమవ్వాలని, జిల్లా పోలీసు శాఖ అన్ని విషయాలలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ఏ ఎస్ పి కె.నాగేశ్వర రావు, ఏ.ఆర్.ఏఎస్పి అశోక్ బాబు, %ఐూదీ ఐూా% బి.మరియాదాసు,ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, కె.వి.రాఘవేంద్ర, యన్.శ్రీకాంత్ బాబు, ఆర్ఐలు హరి బాబు, హరి రెడ్డి, %ాఖ%.మౌలిద్ధిన్, శ్రీకాంత్ నాయక్, ఐటి కోర్ ఎస్సై అజయ్ కుమార్, లీగల్ అడ్వైజర్ వేణు గోపాల్, పోలీసు సిబ్బంది మరియు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ కి యత్నం...



పల్నాడు జిల్లా వినుకొండలి:– ఆర్టీసీ బస్టాండ్ లోని టికెట్ రిజర్వేషన్ కౌంటర్ తలుపు పగులగొట్టి గుడి కిటికీ తొలగించటానికి ప్రయత్నం చేస్తున్న యువకుడ్ని ఆదుపులోకి తీసుకున్న ఆర్టీసీ సిబ్బంది.యవకుడ్ని పట్టుకుని ఆర్టీసీ సిబ్బంది విచారించగా తనది నూజండ్ల మండలం రాముడుపాలెం కాగా పట్టణంలోని శీతయ్య నగర్ లో నివాసం ఉంటూ ఆటో తోలుకుని జీవనం సాగిస్తున్నానని ఈ మధ్య కాలంలో ఆనారోగ్యంగా ఉందని, తెల్లవారుజామున టీ తాగడానికి ఆర్టీసీ లోకి రాగానే గుడి ముందు కాషాయ వస్త్రాలు ధరించి ఉన్న వ్యక్తి ని ఆనారోగ్యంగా ఉంది అంత్రం వేస్తారా అని అడగ్గా తనను పరిశీలించి నీకు దయ్యం పట్టింది పూజలు చేయాలి టికెట్ కౌంటర్ లోంచి కిటికీ తీసి గుడిలోకి వెళ్ళు అక్కడ పూజ చేసి అంత్రం కడతాం ముప్పై వేలు అవుతుందని చెప్పి తన వద్ద ఉన్న పదివేల నగదు తీసుకున్నారని వారు చెప్పిన ప్రకారం టికెట్ కౌంటర్ తలుపు గొళ్లెం పగలగొట్టి కిటికీ తీయడానికి ప్రయత్నం చేసే సమయంలో కాషాయ దారునితో పాటు మరో ఇద్దరు ముగ్గురు ఉన్నట్లు మాటలు వినిపించాయాని కిటికీ ఎంత సేపటికీ రాకపోవడంతో నేను అక్కడే ఉండి పోయానని ఆర్టీసీ సిబ్బంది నన్ను పట్టుకునే సమయంలో కాషాయ వస్త్రాలు ధరించిన వ్యక్తి అతని తో ఉన్నవారు పరారైనట్లు తెలిపిన యవకుడు. గుడి లో చోరీ చేయడానికి కాషాయ వస్త్రాదారణ లో ఉన్న వ్యక్తులు యవకుడి చేత ప్రయత్నం చేయించబోయారని అనుమానాలు వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది.

## షెడ్యూల్డ్ కుల సంఘ ఉద్యోగుల చైతన్య సదస్సును విజయవంతం చెయ్యండి: జనిపల్లి భీమా రావు



అయినవిల్లి :అక్టబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి:ఈ నెల శనివారం అక్టబర్ 8 న జరుగు ఎస్సీ ఉద్యోగుల చైతన్య సదస్సుకు డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా లోని షెడ్యూల్డ్ కుల ఉద్యోగులంతా అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ సదస్సు ను విజయవంతం చేయాలని,ఎస్సీ వెల్ ఫేర్ అసోసియేషన్ అయినవిల్లి మండల శాఖ వారు పిలుపునిచ్చారు. ఈ రోజు బుధవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో అయినవిల్లి మండల ఆ శాఖ అధ్యక్షులు జనిపల్లి భీమారావు అధ్యక్షుడుగాముక్తేశ్వరంలో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో దీనికి సంబందంచిన కరపత్రాలను డివిజనల్ ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు,సీనియర్ నాయకులు నేరెడిమిల్లి సత్య నారాయణ వారిరువురూ కలిసి ఆవిష్కరించారు. తదుపరి బీమా రావు మాట్లాడుతూ...అమలాపురం నల్ల వంతెన దగ్గర గల అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ నందు ఈ నెల శనివారం ఉదయం 9 గంటల నుండి జరిగే ఈ సమావేశంలో కృష్ణా జిల్లా ఎస్పీ మోకా సత్తిబాబు , ఎస్సీ వెల్ ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగిసెట్టి ధర్మయ్య పాల్గొని ఎస్సీ ఉద్యోగులకు దిశా నిర్దేశం చేస్తారని ఆయన తెలిపారు. ఆరోజు సమావేశంలో ఎస్సీ వెల్ ఫేర్ అసోసియేషన్ ( యస్–16) డివిజనల్ శాఖ ను డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా శాఖ గా మార్పు చేస్తారని, నూతన బాడీ ఎన్నికలు నిర్వహిస్తారని వారు తెలిపారు.భోనానంతరం అవార్డు గ్రహీతలకు సన్మానాలు చేయుటకు ఏర్పాటు చేసామని ఈ విషయాలను గమనించి , అధిక సంఖ్యలో ఎస్సీ ఉద్యోగులు అంతా ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని సమావేశం వక్తలు మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి వారా సునీల్ , ఆర్థిక కార్యదర్శి గుమ్మడి వె%శీ%కట్ , గౌరవాధ్యక్షుడు వారా నాగేశ్వరరావు , పెయ్యాల శ్రీనివాస్ , యమ్ యన్ సూర్యనారాయణ , ఎస్ రాజకుమార్, మోహన్ ,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోని ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చేసింది: పి. గన్నవరం ఎమ్మెల్యే కోండేటి చిట్టిబాబు



అయినవిల్లి:అక్టోబర్ 6,ప్రజాపాలన ప్రతినిధి. పాఠశాలలను కొత్తగా మార్చి ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోని ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చేసింది,అని . పి. గన్నవరం ఎమ్మెల్యే కోండేటి చిట్టిబాబు అన్నారు . ఆయన ఈ రోజు గురువారం ఉదయం 9:45 గంటల సమయంలో అయినవిల్లి మండలం తోత్తరమూడి పంచాయితీ పరిధి గల పెదలంక గ్రామంలో నాడు– నేడు కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ పాఠశాల నందు సుమారు 12 లక్షల వ్యయంతో పాఠశాల మరమత్తులు పనులకు శిలాఫలక నమూనాను ఆవిష్కరించారు. ముందుగా స్థానిక సర్పంచ్ మండల సమాఖ్య అధ్యక్షులు వారా జయ సావిత్రి నరసింహ మరియు మాజీ జెడ్పీటీసీ సభ్యులు మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు భయ్యా చిన్న బాబు, మండల సీనియర్ నాయకులు మట్టపర్తి రామారావు, మండల ఎంపీటీసీ సమాఖ్య అధ్యక్షులు యడ్ల కిరణ్ బాబు, యువ నాయకులు కొండేటి స్టాలిన్ బాబు, ఇరిగేషన్ యూనియన్ నాయకులు రాముడు శ్రీనివాస్, స్థానిక ఎంపీటీసీ సభ్యులు రమణాతి రాంబాబు , పోట్టిలంక సర్పంచ్ కోనే సునీత చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పెట్టా జగన్, ముత్తాబత్తుల సహదేవుడు, పచ్చిమాల శ్రీనివాసరావు , ప్రభుత్వ అధికారులు మరియు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 2,00,116 పలికిన కారంపూడి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి లడ్డు



కారంపూడి... అక్టోబరు06.. .ప్రజాపాలన... ప్రతినిధి : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా 10 రోజులపాటు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దగ్గర పూజలు అందుకున్న లడ్డు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ వారు లడ్డు పాట నిర్వహించగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రధాన కార్యదర్శి యక్కల శ్రీనివాసరావు రమాదేవి అల్లుడు దాచేపల్లి వాస్తవాలు వందనపు జానకి రామాంజనేయులు ధర్మపత్ని కృష్ణవేణి 2,00,116 కైవసం చేసుకున్నారు ఈ లడ్డు పాట గుంటూరు జిల్లా వాసవి సేవాదళ్ అధ్యక్షులు భవిరిశెట్టి రామారావు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు చితిరాల వెంకట కోటేశ్వరరావు ట్రెజరర్ సురె కోటేశ్వరరావు నగరేశ్వర స్వామి గుడి ధర్మకర్త మితింటి సాంబశివరావు శ్రీ వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు ఆత్మకూరు శివరామకృష్ణ శ్రీ వాసవి సంఘం శ్రీ వాసవి యువజన సంఘంకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అఖండ ఫౌండేషన్ ప్రారంభం..ప్రేమే మార్గం సేవే లక్ష్యం



బాపట్ల జిల్లా ప్రజాపాలన అక్టోబర్:6 :ప్రతి పేదవాడి మొహం లో చిరునవ్వే అఖండ లక్ష్యం.బాపట్ల జిల్లా వ్యాప్తంగా అఖండ ఫౌండేషన్ సేవలు ఉంటాయని ప్రతి పేదవాడికి ఆపదలో ఉన్నవాడికి సహాయం చేయడానికి ముందుంటావని అఖండ ఫౌండేషన్ సెటిల్లర్ కళ్ళం హరినాథ్ రెడ్డి అన్నారు.అఖండ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూ: ప్రేమే మార్గం సేవే లక్ష్యం అంటూ అఖండ ఫౌండేషన్ ద్వారా ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడానికి అన్ని వేళల ముందు ఉంటామని అలాగే నూతనంగా ప్రారంభమైన అఖండ ఫౌండేషన్ దసరా రోజు ప్రారంభించడం చాలా సంతోషం దయకమని బాపట్ల జిల్లాలో ఎవరికైనా ఆపద వస్తే అండగా మా ఫౌండేషన్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ: అఖండ ఫౌండేషన్ కార్యక్రమాలు సమాజానికి మేల్కొల్పుగా ఉంటాయని అన్నారు. పేదలకు చేయూతనందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కేవలం రెండు వందల రూపాయల సభ్యత్వంతో ఫౌండేషన్ లో సభ్యులుగా చేరవచ్చని, మనం అందించే చిరు సాయం ఎందరో అభాగ్యులకు గొప్ప వరమని పేర్కొన్నారు.కార్యక్రమంలో గుడిపుడి మోహన్ గౌడ్, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, మామిడి రమేష్, అసోది పోతురాజు రెడ్డి తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వేగేసేన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా ప్రజాపాలన అక్టోబర్: 6.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో దసరా పర్వ దిన సందర్భంగా ఈరోజు బాపట్ల నియోజకవర్గం, కర్లపాలెం మండలం ఎం.వి రాజు పాలెం గ్రామం లో మరియు సమ్మెటవారిపాలెం గ్రామం లో గ్రామ పెద్దలు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాన్ని సందర్శించి ఆ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించి భక్తులకు ప్రసాద వితరణ చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.

## దసరా ఉత్సవాలలో మణికంఠ స్వీటు బేకరీ



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి :మణికంఠ స్వీట్ బేకరి తగరపువలస నందు నవరాత్రి ఉత్సవాలు భాహు ఘనంగా జరిగాయి దీనిలో భాగంగా దసరా పర్వదినం పురస్కరించుకొని రాజరాజేశ్వరి కి అత్యంత ప్రీతి అయినటువంటి అగ్నిగుండం ఏర్పాటు చేపట్టి దే దివ్యమానంగా ఈ కార్యక్రమాన్ని జరిపించారు మాలాధారణ వేసిన భవానీలు భక్తులు ఈ కార్యక్రమం పాల్గొని భక్తిపార్వసంతో అమ్మవారిని కొలిచారు తదనానంతరం మణికంఠ స్వీట్ బేకరీ ఆదిమూలం నాగరాజు మాలాధారణ వేసిన భవాని భక్తులు యాజమాన్యం గ్రామస్థులు అమ్మవారిని ఊరేగించి నిమజ్జన కార్యక్రమం చెప్పటారు




AMBEDKAR RAJANEETHI MOVEMENT INDIA

జై భీమ్

పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.

గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.

ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.

మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

# ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 07, అక్టోబరు 2022


## వస్త్రధారణ ఆమె హక్కు

విద్యా సంస్థలలో విద్యార్థులు హిజాబ్ వేసుకోకూడదని కర్ణాటక బిజెపి ప్రభుత్వం నిషేధించినప్పుడు...హిజాబ్ వేసుకోవడం వారి హక్కని దేశవ్యాప్తంగా అనేకమంది మహిళా కార్యకర్తలు వారికి మద్దతుగా నిలిచారు. ఇప్పుడు ఇరాన్‌లో మహిళలు హిజాబ్‌లను కాల్చేస్తుంటే...ఆనాడు కర్ణాటకలో విద్యార్థినులకు మద్దతు పలికిన మహిళలను బిజెపి కార్యకర్తలు హేళన చేస్తున్నారు. అందులో ఒకరు "అమ్మాయిలు హిజాబ్ వేసుకోవడాన్ని సమర్థించిన ఆ సిగ్గులేని భారతీయ మహిళలకు ఈ ఫోటోలను చూపించండి" అన్నారు. ఎప్పటిలాగే ఆ హేళన చేసేవారు విషయాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేదు. ఇరాన్‌లో 22 ఏళ్ల ఖుర్దిష్ అమ్మాయి టెహ్రాన్‌లో పోలీసుల అదుపులో ఉండగా చనిపోయింది. దానితో టెహ్రాన్‌లో వరుసగా నిరసనలు వెల్లువెత్తాయి. ఆమెను అదుపులోకి తీసుకోడానికి కారణం ఆమె, హిజాబ్ 'సరిగ్గా' ధరించలేదని. ఇరాన్ పోలీసులు నైతిక రక్షకులుగా వ్యవహరించడం వలన ఆమెను అదుపు లోకి తీసుకున్నారు. ఆమెను పోలీసులు తలపై కొట్టి చావబాదారని ప్రత్యక్ష సాక్షుల కథనం. ఆ దెబ్బలకు తాళలేకే ఆమె చనిపోయింది. వందలాది మహిళలు ఎంతో ధైర్యంగా నిరసనలు తెలిపారు. ఎదిరించి ఆమెకు మద్దతుగా, తమ హిజాబ్ లను తగులబెట్టారు. నిరసనకారులపై జరిపిన కాల్పులలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని నివేదికలు చెప్తున్నాయి.నిరసనలు తెలిపినందుకు జరిపిన కాల్పులలో మరణించిన వ్యక్తి అంత్యక్రియలలో పాల్గొన్న అతని సోదరి తన హిజాబ్‌ను చించేసింది. జుట్టు కత్తిరించి కసిగా తన పిడికిలితో శవపేటికపై వేసింది. ఇది శక్తివంతమైన నిరసనకు ఒక సూచికగా నిలిచింది. ఆ తరువాత అనేకమంది మహిళలు జుట్టు కత్తిరించుకుని, హిజాబ్‌లను తగులబెడుతున్న చిత్రాలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తాయి. ఇరాన్‌లో దేశవ్యాప్తంగా పోలీసులు నిరసనకారులపై విరుచుకు పడుతున్నారు. ఇరాన్‌లో నిరసనలు తెలుపుతున్న మహిళలకు మేము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం. వాళ్ళ కోపంలో, ఆగ్రహంలో మేం కూడా భాగస్వాములం అవుతాం. ఇక్కడ జరిగింది ఇందుకు పూర్తిగా భిన్నమైనది. ఇక్కడ ప్రభుత్వం విద్యార్థినులను కాలేజీలకు హిజాబ్ తొలగించి రావాలని ఆదేశించింది. దానిని ప్రతిఘటిస్తూ అమ్మాయిలు హిజాబ్ వేసుకుని కాలేజీలకు వెళ్లారు. కాలేజీ గేట్ల ఆవల నిలుచుని, ఆయా సంస్థలను హిజాబ్ వేసుకుని లోపలికి రాడానికి తమకు అనుమతి ఇవ్వవలసిందిగా డిమాండ్ చేశారు. అప్పుడు వారు అవహేళనలకు గురయ్యారు. దుర్భాషలను క్షుడా భరించాల్సి వచ్చింది. అంతేగాక ప్రభుత్వం వారిని బెదిరించింది. భయపెట్టింది. ప్రభుత్వానికి మద్దతుగా గూండాలు నిలిచారు. కానీ అమ్మాయిలు వెనకడుగు వేయలేదు. బెదిరిపోలేదు. వారి పోరాటాన్ని సుప్రీంకోర్టు వరకు తీసుకెళ్లారు. ఆ నిరసనకారులకు మద్దతుగా మేం నిలిచాం. చదువు, నమ్మకాలలో ఏదో ఒకదాన్ని ఎంచుకోమనడంపై వచ్చిన వారి ఆగ్రహావేశాలలో భాగస్వాములమయ్యాం.ఇరాన్ మహిళలు అణచివేతను వ్యతిరేకించడాన్ని సూచిస్తూ హిజాబ్‌లను దగ్ధం చేయడాన్ని మేము సమర్థిస్తున్నాము. అదే సమయంలో కర్ణాటకలో హిజాబ్ వేసుకోవడం తమ హక్కు అనే మహిళలకు మేము మద్దతుగా నిలుస్తాం. ఇదేమయినా వైరుధ్యంగల అంశమా? రెండు రకాల పరిస్థితులలో మహిళలకు మేం ఎందుకు మద్దతు ఇచ్చామో వివరిస్తాను.నిరసనలకు, సమస్యలకు రాజకీయ నేపథ్యం ఉంటుంది. ఏ పరిస్థితులు, రాజకీయాలు ఈ నిరసనలకు కారణమయ్యాయి? బయటికి రెండు చోట్లా నిరసనలకు కారణం హిజాబ్‌గా కనిపిస్తున్నా రెండు విషయాల్లో అసలైన కారణం–మహిళకు ఆమె ఏం ధరించాలో, ఎవరితో సన్నిహితంగా ఉండాలో, ఎవరిని ఆమె జీవిత భాగస్వామిగా ఎంచుకోవాలో వగైరాలు నిర్ణయించుకునే హక్కు ఉందా అనేదే. ఒక్కొక్కసారి మౌలికంగా బద్ధవిరుద్ధమైన శక్తులు, ఏదయినా ఒక విషయంపై ఒకే వైఖరిని అవలంభించవచ్చు. కానీ వాటికి ఉపయోగించవలసింది ఒకే కొలబద్ద. అది మహిళల స్వతంత్రత, ఎంపిక హక్కును సమర్థిస్తున్నదా? వ్యతిరేకిస్తున్నదా?పెట్టుబడిదారీ, భూస్వామ్య సమాజాలలో సాధారణంగా 'ఎంపిక' అన్నది సాపేక్షికమే. పెట్టుబడిదారీ ప్రపంచంలో సంస్కృతి వర్గ వాస్తవాలను ప్రతిబింబిస్తుంటుంది. ఒక శ్రామిక మహిళ గాని, నిరుద్యోగ యువకుడు గాని ఉన్న సామాజిక ఆర్థిక అసమానతల దృష్ట్యా, ఇతర కారణాల రీత్యా, వాస్తవానికి తనకు నచ్చిన వాటిని ఎంపిక చేసుకోలేరు. అంతమాత్రం చేత స్వేచ్ఛ, స్వతంత్రతలకు సంబంధించిన చట్టాలు చేయడానికి, చిత్రాలు రూపొందించడానికి, ఇందుకవసరమైన సామాజిక వ్యవస్థ నిర్మించడానికి, అవసరమైన పోరాటాలు నిర్మించడానికి అభ్యంతరాలు ఉండవు. కుల వ్యవస్థలతో నిండిన భారత సమాజాలలో, గత దశాబ్ద కాలంగా రాజ్యం మెజారిటీ మతస్థుల సిద్ధాంతాలను ప్రోత్సహిస్తున్నది. ఈ నేపథ్యంలో "స్వయం ప్రతిపత్తి, ఎంపిక" అన్నవి కుల, మత మధ్యవర్తిత్వంతో ఏర్పడ్డ రాజకీయాల మధ్య నలిగిపోతుంటాయి. ఎంపిక, హక్కులు, స్వేచ్ఛ మతమౌఢ్య పాలనల కింద చిదిగి పోతుంటాయి. ఇరాన్ అయినా భారతదేశంలో అయినా ఎక్కడికక్కడ పరిమితులు విధించే చరిత్రగల సమాజాలున్న ఈనాటి పరిస్థితికి, మహిళల స్థితికి సంబంధం ఉంది. ఇరాన్‌లో 'హిజాబ్'...మహిళలు తమ హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి సంకేతం. ఇరాన్ సమాజంలో ఇరానియన్ లే కాక ఖుర్దిష్ జాతివారు, గిరిజనులు, ఇతరులు కూడా ఉంటారు. వారికి వారి వారి సంస్కృతులు ఉన్నాయి. ఖుర్దిష్ ప్రజలు స్వయంప్రతిపత్తి కోసం చేస్తున్న పోరాట ప్రభావం కూడా మహిళల పోరాటంపై ఉన్నది. 1930ల వరకు ఇరాన్ ప్రత్యేకమైన వస్త్రధారణకు సంబంధించిన నియమనిబంధలు లేవు. రెజా షా పాలన వచ్చిన తరువాత పశ్చిమ దేశాల సంస్కృతుల ప్రభావం భాషపై, వస్త్రధారణపై, ఇంకా అనేక ఇతర రంగాలపై పడింది. ముప్ఫైలలో హిజాబ్ ధరించడంపై నిషేధం విధించడం జరిగింది. హిజాబ్ ధరించిన వారెవరైనా శిక్షార్హులు. ఆనాడు ఎవరైనా హిజాబ్ ధరిస్తే రక్షక దళాలు వాటిని బలవంతంగా తొలగించాలని ఆదేశించారు. మగవారు టోపీలు తప్పనిసరిగా ధరించాలి. నిజానికి ఆనాడు పొలాలలో పనిచేస్తున్న అనేకమంది మహిళలు హిజాబ్ ధరించేవారు కాదు. హిజాబ్ సాధారణంగా పట్టణాలలో నివసించే ఉన్నత తరగతుల మహిళలు మాత్రమే ధరించేవారు. హిజాబ్‌లను బలవంతంగా తొలగించడం మొదలు పెట్టిన తరువాత, అందుకు వ్యతిరేకంగా హిజాబ్ ధరించేవారి సంఖ్య పెరిగింది. 1941లో పదవీచ్యుతుడైన పాలకుడి స్థానంలో మొహమ్మద్ రెజా షా వచ్చాడు. హిజాబ్ ధరించడంపై నిషేధాన్ని ఎత్తివేశాడు. అప్పుడు హిజాబ్ ధరించడం దాదాపు మహిళల ఎంపికగా మారింది. షా పాలన అంతమైన తరువాత పరిస్థితి మళ్ళీ మొదటికి వచ్చింది. మరింత ప్రజాస్వామ్య పాలన, పౌర హక్కులు, పౌర స్వేచ్ఛ కోసం రెజా షా కి వ్యతిరేకంగా ఉద్యమం నడిచినప్పటికీ, పోరాటం అంతమయ్యే నాటికి అధికారం మత పెద్దల చేతుల్లోకి పోయింది. ఇస్లాం మతం పేరు మీద అత్యంత నియంతృత్వ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. హిజాబ్ తప్పనిసరిగా ధరించాలన్న నియమం అమలులోకి వచ్చింది. మహిళలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు చేయడంతో తాత్కాలికంగా ఆ నియమం అమలుకాకుండా నిలిపివేశారు. అయితే, 1983లో హిజాబ్ ధరించడం తప్పనిసరి చేస్తూ చట్టం చేశారు.

# ఈ పరిణామాలు భావి ప్రభాతాలా?



భారత రాజకీయాల్లో ఈ విజయదశమి నుంచి కీలక మార్పులు జరిగే అవకాశాలున్నాయా? విజయదశమికి అటూ ఇటుగా దేశంలో కొన్ని రాజకీయ పరిణామాలు ప్రారంభం కావడమే ఈ ప్రశ్నకు ఆస్కారమిస్తోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి సంబంధించి త్వరలో జరగబోయే ఉప ఎన్నికలు, ఆ తర్వాత వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు 2024 సార్వత్రిక ఎన్నికలు అత్యంత కీలకమైనవి. ఈ నవంబర్, డిసెంబర్ లలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ లలో భారతీయ జనతా పార్టీ విజయానికి ఢోకా లేదని, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేవని ఏబీపీ–సీఓటర్ సంస్థ నిర్వహించిన సర్వే స్పష్టం చేసింది. అయినప్పటికీ ఏ ఎన్నికనూ మోదీ యథాలాపంగా తీసుకునే అవకాశం లేనేలేదు. గుజరాత్‌లో మోదీ గత ఆరు నెలలుగా సుడిగాలి పర్యటనలు చేస్తూ వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. హిమాచల్‌లో గత వారం మండీలో బిజెపి యువమోర్చా నిర్వహించిన విజయ్ సంకల్ప్ ర్యాలీలో మోదీ పాల్గొన్నారు. అదే రాష్ట్రంలో విజయ దశమి రోజు ఎయిమ్స్‌ను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగడానికి ముందే అయిదు రాష్ట్రాల్లో ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఉప ఎన్నికలకు విశేష రాజకీయ ప్రాధాన్యమున్నది. భారత్ జోడో యాత్ర ద్వారా తన రాజకీయ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవాలనుకుంటున్న రాహుల్ గాంధీ, బిజెపితో తెగతెంపులు చేసుకుని రాష్ట్రీయ జనతాదళ్‌తో చేతులు కలిపిన నితీశ్ కుమార్, ఉత్తర ప్రదేశ్‌లో పునరుత్థానం కోసం ప్రయత్నిస్తున్న సమాజ్‌వాది పార్టీ నేత అఖిలేశ్ యాదవ్, మహారాష్ట్రలో బాల్ ఠాక్రే వారసత్వాన్ని నిలబెట్టుకోవాలని ఆశిస్తున్న శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రేతో పాటు విజయదశమి రోజు జాతీయ పార్టీ ప్రారంభిస్తున్న కేసీఆర్‌ల ప్రస్థానమేమిటో అర్థమయ్యేందుకు ఈ ఉప ఎన్నికల ఫలితాలు సంకేతాలు ఇవ్వవచ్చు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయపరంపరకు ఇప్పటివరకు అడ్డు లేనప్పటికీ భవిష్యత్తులో కూడా ఆయన జైత్రయాత్ర సాఫీగా జరుగుతుందని చెప్పడానికి వీల్లేదు. ఉప ఎన్నికల్లో మెజారిటీ సీట్లు, గుజరాత్, హిమాచల్ రాష్ట్రాల్లో గెలిచినప్పటికీ అసలు యుద్ధం 2023లో జరిగే కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, త్రిపుర, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల రూపంలో జరగనుంది. ఈ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రభావం 2024 సార్వత్రిక ఎన్నికలు, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, మహారాష్ట్ర, జార?ండ్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పడే అవకాశాలు ఉన్నాయి.పాలనకు సంబంధించి తాను ఎదుర్కొంటున్న విమర్శలు మోదీకి తెలియనివి కాదు. పెచ్చరిల్లుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, అధికమవుతున్న ఆర్థిక అసమానతలు, యువతలో అశాంతి గురించి ప్రతిపక్షాలు విమర్శించడం సహజం. అయితే ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబలే తమ అనుబంధ సంస్థ స్వదేశీ జాగరణ మంచ్ నిర్వహించిన ఒక వెబినార్‌లో చేసిన వ్యాఖ్యలు మాత్రం మోదీ తేలిగ్గా తీసిపారేయదగినవి కాదు. 'దేశంలో పేదరికం మన ముందు ఒక రాక్షసిలా నిలుచున్నది. 20 కోట్ల మంది పేదలు ఇంకా దారిద్ర్యరేఖ దిగువన ఉండడం విషాదకరం, దాదాపు 23 కోట్ల మంది ప్రజలు రోజుకు రూ.375 కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు, లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం మన దేశంలో నిరుద్యోగం 7.6 శాతం మేరకు ఉన్నది' అని దత్తాత్రేయ హొసబలే తీవ్రంగా విమర్శించారు. భారతదేశం ప్రపంచంలో ఆరవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించడం మంచిదే కాని దేశ జనాభాలో కేవలం ఒక శాతం మంది మాత్రమే 20 శాతం జాతీయ ఆదాయాన్ని అనుభవిస్తున్నారని, 50 శాతం మంది చేతుల్లో కేవలం 13 శాతం జాతీయ ఆదాయం ఉన్నదని ఆయన గుర్తు చేశారు. ఈ ఆర్థిక అసమానతల గురించి మనం ఆలోచించాలని హొసబలే అన్నారు. కోట్లాది భారతీయులకు స్వచ్ఛ నీరు, పోషక విలువలు ఉన్న ఆహారం అందుబాటులో లేదని, విద్యా ప్రమాణాలు అతి పేలవంగా ఉన్నాయని దత్తాత్రేయ హొసబలే తెలిపారు. 'దుర్గామాత రాక్షసులను సంహరించినందుకు ఈ నవరాత్రి ఉత్సవాలను మనం జరుపుకుంటాం. దశాబ్దాలుగా మనను పట్టి పీడిస్తున్న పేదరికం రాక్షసిని కూడా మనం సంహరించాల్సి ఉన్నది. ఇదొక పెద్ద సవాలు' అని ఆయన అన్నారు. దత్తాత్రేయ హొసబలే ఎత్తి చూపిన అనేక సవాళ్లను దేశం ఎదుర్కొంటున్నదనడంలో సందేహం లేదు. మోదీ పట్ల గత ఎనిమిది సంవత్సరాలకు పైగా ఆదరణ చూపిస్తున్న ప్రజలు ఈ సవాళ్ల మూలంగానే సందేహాలకు లోనవుతున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న డాలర్ ధరతో పోలిస్తే రూపాయి విలువ పడిపోవడం, దిగుమతులు ఎగుమతుల కంటే వేగంగా పెరగడంతో మన వర్తకపు లోటు కూడా పెరగడం, విదేశీ మదుపరిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటుండడం కూడా తీవ్రంగా ఆందోళనకరమైన విషయాలే. ప్రజల దైనందిన జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే ఈ అంశాలు బిజెపికి రాజకీయంగా అవరోధం కాకుండా చూసుకోవడం మోదీ బాధ్యత.ఇప్పటివరకూ మోదీకి బలమైన ప్రతిఘటన ఇవ్వలేకపోయిన ప్రతిపక్షాలు దత్తాత్రేయ హొసబలే చూపిన కారణాలు, మోదీ ఎదుర్కొంటున్న ఇతర సమస్యల ఆధారంగా రాజకీయంగా పుంజుకునే అవకాశాలు ఉన్నాయా? ఇది చాలా కీలకమైన ప్రశ్న. ఇటీవలి కొన్ని పరిణామాలు ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తాయా అన్నది యోచించాల్సి ఉన్నది. ముఖ్యంగా రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర కర్ణాటకలో ప్రవేశించగానే ఊహించిన దానికంటే ఎక్కువ ప్రతిస్పందన లభించడం కాంగ్రెస్ నేతలకు కొంత ఆనందం కలిగించే విషయం. ఈ కదలిక మరింత వేగం పుంజుకుంటే క్రమక్రమంగా కాంగ్రెస్ తనను తాను నిలదొక్కుకునేందుకు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో కార్యకర్తల నైతికస్థైర్యం పెరిగేందుకు అవకాశం ఉన్నది. ఇటీవలి కాలంలో రాజస్థాన్‌లో అశోక్ గెహ్లాత్ సృష్టించిన సంక్షోభం తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం తేరుకుని విధేయుడైన మల్లిఖార్జున ఖర్గేను పార్టీ అధ్యక్షుడుగా చేయాలని నిర్ణయించడం శశిథరూర్ అన్నట్లు పార్టీలో యథాతథ స్థితికి ప్రతిబింబం. అయినప్పటికీ సోనియా, రాహుల్‌ల నుంచి అంతకంటే ఎక్కువ ఆశించడానికి వీల్లేదని ప్రజలకు తెలుసు. ఎంత ప్రజాస్వామికవాదులమని చెప్పుకుంటున్నప్పటికీ తమ పట్టు నుంచి పార్టీ జారిపోవాలని ఎవరు ఆశిస్తారు?రాహుల్ గాంధీ జోడోయాత్రతో పాటు అదే స్థాయిలో ఆసక్తి కలిగిస్తున్న అంశం కె. చంద్రశేఖర రావు విజయదశమి రోజు ప్రారంభించనున్న జాతీయ పార్టీ. నిజానికి బిజెపికి ప్రత్యామ్నాయంగా దేశంలో ఒక బలమైన పార్టీ ఉండాలన్న ఆవశ్యకత ఉన్నదని, ఈ ఆవశ్యకతను కాంగ్రెస్ పూరించలేకపోతోందని కూడా చాలా మందికి తెలుసు. మిగతా ప్రతిపక్షాలన్నీ తమ రాష్ట్రాల్లో తాము నిలదొక్కుకునేందుకే సంఘర్షించవలసి వస్తున్నది. నితీశ్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్, మమతా బెనర్జీ, శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే, అఖిలేశ్ యాదవ్, స్టాలిన్, కుమారస్వామి వంటి నేతలు కూడా జాతీయ స్థాయిలో ఒక ప్రత్యామ్నాయం ఉండాలని అనుకుంటున్నప్పటికీ తమంతట తాము జాతీయ స్థాయిలో ప్రవేశించగలిగిన సాహసం వారికి లేదు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ కాకుండా ఒక్కో రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారు కాని, తనది జాతీయ పార్టీ అని చెప్పుకోగలిగిన ధైర్యం ఆయన ప్రదర్శించలేదు. కాంగ్రెస్ లేకుండా ప్రత్యామ్నాయం నిర్మించలేమని నితీశ్, లాలూప్రసాద్ ప్రకటించారు. శరద్ పవార్ కూడా అదే వైఖరి ప్రదర్శించారు. తనకు జాతీయ స్థాయిలో ప్రవేశించాలన్న ఆకాంక్షలు లేవని ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ చెప్పారు. గతంలో ఎన్టీఆర్ కూడా భారతదేశం అన్న పార్టీ పెట్టాలని యోచించి విరమించుకున్నారు. మరి వీరందరూ చేయని సాహసాన్ని కేసీఆర్ ఎందుకు చేస్తున్నట్లు? గత కొంత కాలంగా కేసీఆర్ తన ఆలోచనా ధోరణి గురించి దేశంలో అనేకమంది రాజకీయ నేతలు, విద్యావేత్తలు, సీనియర్ జర్నలిస్టులు మేధావులతో ఆంతరంగిక చర్చలు జరుపుతూ వస్తున్నారు. రైతులు, యువత, మధ్యతరగతి, నిరుద్యోగులు, మహిళలకు న్యాయం చేసే ఒక ప్రత్యామ్నాయ సిద్ధాంతంతో జాతీయ పార్టీ రావల్సిన ఆవశ్యకతను ఎవరూ కాదనడం లేదు. అయితే హేమాహేమీలకు సాధ్యం కానిది కేసీఆర్ సాధ్యం చేయగలరా? అన్నదే ప్రధాన ప్రశ్న. కేసీఆర్‌ను కలిసిన పలువురు రాజకీయ పరిశీలకులు, జర్నలిస్టులు మాత్రమే కాదు, టీఆర్ఎస్ నేతలు కూడా ఆయన పట్ల నమ్మకాలు, అపనమ్మకాల మధ్య ఊగిసలాటలో ఉన్నారు. కేసీఆర్ పెట్టే జాతీయ పార్టీ గురించి ఆ పార్టీ సీనియర్ నేతలను ఎవర్ని అడిగినా వారి పెదాలపై చిరునవ్వు విరబూస్తున్నది. 'చూద్దాం, ఏం జరుగుతుందో' అని వారు తప్పించుకుంటున్నారు. కేసీఆర్ పూర్తిగా కొట్టి పారేయదగిన వ్యక్తి కాదని వారి అభిప్రాయమేమో? టిఆర్ఎస్ స్థానంలో జాతీయ పార్టీ ఏర్పర్చడం ద్వారా ఒక కొత్త హవాను సృష్టించాలని, కొత్త ప్రాంతాలకు విస్తరించాలని, తద్వారా తన పార్టీ ఉనికిని, విజయావకాశాలను సుస్థిరం చేసుకోవాలని కేసీఆర్ భావిస్తున్నారన్న విషయం స్పష్టమవుతోంది. తెలంగాణలో విస్తరించాలనుకుంటున్న బిజెపి ఈ పరిణామాన్ని ఎలా ఎదుర్కొంటుందనేది వేచి చూడాల్సి ఉన్నది. మునుగోడులో గెలిచే అవకాశాలు టిఆర్ఎస్‌కే ఎక్కువగా ఉన్నాయన్న విషయాన్ని బిజెపి జాతీయ నేత ఒకరితో ప్రస్తావించినప్పుడు ఆయన నవ్వుతూ 'పిక్చర్ అభీ బాకీ హై' అన్నారు! ఇందులో సవాలక్ష సంకేతాలు ఉన్నాయి.


## ఆ పిల్లలకి పాలు



తోటమాలి ఊరెళ్ళాడు
పది రోజులైంది
మొక్కలు తలలు వాల్చేసాయి
ఆశలు రాల్చేసాయి
తోటమాలి ఊరెళ్ళాడు గానీ
మొక్కల గురించి ఆలోచన లేదు
నీళ్లు ఎవరుపోస్తారు? తోటమాలికి
పని ఉండొచ్చు, కారణాలు ఏవైతేనేం?
అడవులే నశించిపోతై
సంరక్షించే వాడు లేకుంటే
సాదా మొక్కలవి
టాంక్‌లో జలనిధి వున్నా నీటినిల్వ వున్నా
సరఫరా లేక గొంతెండిపోతూ
నోరులేని మొక్కలు పేరులేని మొక్కలు
నెలలు వయస్సు వాటికి
గుంపు గుంపే అల్లాడుతూ
దినదిన ఎదుగుదల దేవుడెరుగు
మొక్కలు నిరసంతో ఉన్నాయి
అక్కడే ఉన్న ఒకటి రెండు చెట్లతో
మాట్లాడడం మొదలెట్టాయి
అవి జాలిగా ఔనౌనని సానుభూతి
ప్రకటించి సలహా ఇచ్చాయి
ఆశలు ఆవిరవుతున్నవేళ
ఇక తోటమాలికై ఎదురుచూపులు మాని
మొక్కలు భక్తి శ్రద్ధలతో ఆకాశాన్ని
ప్రార్థించాయి
మబ్బులొచ్చి ఆ పిల్లలకి పాలిచ్చాయి !

– కోటం చంద్రశేఖర్

## ఉండవచ్చు..



ఉండే ఉండవచ్చు
కంటి అంచుపై ఒక తడి
ఉండే ఉండవచ్చు
గుండె గోడల వెంట ఒక తడి
ఉండే ఉండవచ్చు
శిల్పం శిథిలమై ...

ఉండే ఉండవచ్చు
సాలెపురుగు తనగూటిలో చిక్కుకొని
ఉండే ఉండవచ్చు
ఇంటి ముందు రెక్కలు విరిగిన
సీతాకోకచిలుక
ఉండే ఉండవచ్చు
కళ్ళున్నా కబోదిలా
ఉండే ఉండవచ్చు
ఏదైనా ఎక్కడైనా ఎలాగైనా...

– లక్ష్మీ కందిమళ్ళ

## తెలుగుదేశం మరియు జనసేన పార్టీల నుంచి వైసీపీలోకి భారీ చేరికలు



మచిలీపట్నం/ పెడన : అక్టోబర్ 06 ప్రజాపాలనరాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి సంక్షేమ పాలనకు ముగ్దులై, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి కేవలం సీఎం జగన్ గారితోనే సాధ్యమని నమ్ముతూ, అదే విధంగా పెడన నియోజకవర్గ సమూల అభివృద్ధి కేవలం మంత్రివర్యులు జోగి రమేష్ గారితోనే సాధ్యం అని అని భావిస్తూ ఈరోజు కృత్తివెన్ను మండలం చిన గొల్లపాలెం మరియు నీలిపూడి గ్రామాలకు చెందిన తెలుగుదేశం మరియు జనసేన పార్టీకి చెందిన 40 మంది కార్యకర్తలు వైయస్సార్సీపి తీర్థం పుచ్చుకున్నారు. పెడన పట్టణ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ మంత్రి శ్రీ జోగి రమేష్ గారు తెలుగుదేశం మరియు జనసేన నుంచి వైఎస్సార్సీపీ లోకి ఈరోజు చేరిన కార్యకర్తలతో ఆప్యాయంగా సంభాషించి, కండువా కప్పి పార్టీలకు ఆహ్వానించి, రానున్న రోజుల్లో వైఎస్ జగన్ గారిని 20 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని తద్వారానే మన రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంటుందని మంత్రి శ్రీ జోగి రమేష్ గారు తెలియజేశారు. మంత్రి జోగి రమేష్ గారి సమక్షంలో ఈ రోజు వైసీపీ తీర్థం పుచ్చుకున్న వారిలో చిన గొల్లపాలెం గ్రామానికి చెందిన బస్వాని హరికృష్ణ, నడికుదుటి సూర్యనారాయణ, రేవు రంగారావు, రేవు శ్యాములు, కొల్లాటి జానకి రామయ్య, రేపు సత్యనారాయణ ఉండగా మరియు జనసేన నుంచి అరవా పుల్లయ్య నాయుడు, బండ్రెడ్డి మణికంఠ, జానుశెట్టి రామాంజనేయులు, తోట వెంకన్న తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న రేగళ్ల





జగ్గయ్యపేట అక్టోబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: సర్జరీ కోసం గురువారం నాడు మంగళగిరి లోని ఎన్ అర్ ఐ హాస్పిటల్ లో ఏ పాజిటివ్ అత్యవసరం కాగా రేగళ్ల వేణుమాధవ్13 వ సారి రక్తదానం చేసి మానవత్వా న్ని చాటుకున్నాడు. ప్రాణదానం చేశాడని చెప్పడంలో అతిశయోక్తి లేదు న్నిసార్లు రక్తదానం చేసిన వేణుని రక్తం పొందిన వ్యక్తి,ఆయన కుటుంబ సభ్యులు ధన్య వాదాలు తెలి పారు. జగ్గయ్యపేట బ్లడ్ డోనార్స్ స భ్యులు అభినందించారు.

## రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలో రాఘవాపురం గ్రామంలో రైతు భరోసా కేం ద్రానికి స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తు న్నారని ,రైతే రాజు గా ఉండాలనే తలంపుతోనే వై యస్ జగన్ ప్రభుత్వం రైతుల కోసం పలు సంక్షేమ ప థకాలు - కార్యక్రమాలు రూపొందించి సమర్ధవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు , ప్రతి గ్రామం లో రైతు భరోసా కేంద్రాలను నిర్మించి వ్యవసాయంపై సంబం ధిత అధికారులతో రైతులకు అవసరమైన సలహాలు -సూచనలు ఇవ్వడంతో పాటు వ్యవసాయానికి అవ సరమైన ఎరువులు , పురుగుమందులు - విత్తనాలు రైతు భరోసా కేంద్రాల్లోనే అందుబాటులోకి తీసుకు రా వడం జరిగిందన్నారు , వ్యవసాయానికి సంబంధిం చి న అన్ని రకాల కార్యక్రమాలకు రైతు భరోసా కేంద్రాలు నిలయంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేష్ , నాయకులు స్టాలిన్ ,శివనా గేశ్వర రావు , అధికారి రమేష్ , పలువురు వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


## రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం మండలంలో ని అంచుల వారిపాలెం గ్రామం. అనుపాలెం గ్రామం లు 5వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల నుండి ఈ రోజు వరకు 24 గంటల నుంచి విద్యుత్ లెక అంధకారంలో ఉన్నాయి. పండుగ రోజుల్లో బంధువుల పిల్లలు లతో ఈ రెండు గ్రామాల్లో ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ అధికారులు %ఖువ% లైన్ల మరమ్మతులు పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ఇటువంటి%జూ% పండుగ రోజుల్లో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టక పోవడంతో సూమారు 10వేల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాజుపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అంచుల నరసింహారావు వెంటనే కరెంట్ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

### గ్రామీణ స్వరాజ్యానికి

# నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారు



మచిలీపట్నం టౌన్ : అక్టోబర్ 06 ప్రజాపాలన :తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణికుమార్ లు గురువారం మచిలీపట్నం నియోజకవర్గం కానూరు గ్రామంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ స్థానిక సంస్థలకు వచ్చిన కేంద్రం నిధులను స్వాహా చేసి, పల్లెల అభివృద్ధి గొంతునొక్కడమే అభివృద్ధి వికేంద్రీకరణ అని జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పాలకులు వక్రభాష్యాలు చెబుతున్నారని విమర్శించారు. స్థానిక సంస్థలను నిర్వీర్యంచేస్తూ, గ్రామసర్పంచ్ లను ఉత్సవవిగ్రహాలుగా జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పాలకులు మార్చారు. పల్లెలను అభివృద్ధికి దూరంగా, అనారోగ్యానికి ఆలవాలంగా మార్చారు. ఇటువంటి పాలకులు అభివృద్ధి వికేంద్రీకరణ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రూ. 8,548. 29కోట్లు స్వాహా...14, 15వ ఆర్థికసంఘం గ్రామాలఅభివృద్ధికోసం విడుదల చేసిన రూ. 8548. 29కోట్ల నిధుల్ని దిగమింగారుఒకవైపు పల్లెలరూపురేఖలు మార్చడానికి కేటాయించిన నిధుల్ని స్వాహాచేసిన జగన్మోహన్ రెడ్డి సర్కారు, మరోపక్క అభివృద్ధి వికేంద్రీకరణ రాగం ఆలపిస్తూ, ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తోంది. రాష్ట్రప్రభుత్వం పల్లెలను గాలికొదిలేసి గ్రామప్రథమ పౌరులైన సర్పంచ్ లను గతిలేని వాళ్లగా మార్చి, వారిని ఉత్సవవిగ్రహాలను చేసింది. పంచాయతీల్లో బ్లీచింగ్ చల్లడానికి కూడా డబ్బులేదు, పారిశుధ్యకార్మికులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో 12,918 గ్రామపంచాయతీలున్నాయి.

మహాత్ముడు కన్న గ్రామీణ స్వరాజ్యానికి తూట్లు..

జగన్మోహన్ రెడ్డి తన దోపిడీవిధానంతో, మహాత్మగాంధీ కలలుగన్న గ్రామీణస్వరాజ్యానికి తూట్లు పొడుస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. గాంధీ జయంతినాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచ్ లు అందరూ గాంధీవిగ్రహాల ముందు నిరసన వ్యక్తంచేసి, బాపూజీప్రతిమలకు వినతిపత్రాలివ్వాల్సి రావడం దురదృష్టకరం.

పల్లెల అభివృద్ధి నిధులూ జగన్ జేబులోకే...

జగన్ ప్రభుత్వం పల్లెల అభివృద్ధికోసం తనవాటాగా ఇవ్వాల్సిన సొమ్ముని ఇవ్వకుండా, కేంద్ర ప్రభుత్వమిచ్చిన నిధులను కూడా తనజేబులో వేసుకోవడం దుర్మార్గం.

గామస్వరాజ్యం అంటే ముందుగా పల్లెలుఅన్నివసతులతో అభివృద్ధిచెందడమనే వాస్తవాన్ని వైసీపీప్రభుత్వం ఇప్పటికైనా గ్రహిస్తే మంచిదని సూచిస్తున్నాం. గ్రామ స్వరాజ్యమే దేశ స్వరాజ్యానికి నాందిపలుకుతుందనే వాస్తవాన్ని, పల్లెలఅభివృద్ధే అసలుసిసలైన అభివృద్ధి వికేంద్రీకరణ అనే నగ్నసత్యాన్ని ప్రభుత్వం, మంత్రులు గ్రహించాలని తెలియచేస్తున్నాం అని గోపు సత్యనారాయణ, పి.వి. ఫణి కుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈమని ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## మహా చండి యాగం మంచి విశేషం కలిగినది: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ అక్టోబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి): ఆదర్శమైన ఆలోచనలతో ప్రజల సుభిక్షం కోసం మంచి ఆలోచనతో పూజ్యశ్రీ హిమాలయ గురూజీ దేవి శరన్నవరాత్రుల పురస్కరి చేపట్టిన మహా చండి యాగం మంచి విశేషం కలిగినదని వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండ విఠంరాజుపల్లి సాయి బృందావనం వద్ద, దేవి శరన్నవరాత్రుల ను పురస్కరించుకొని, పూజ శ్రీ హిమాలయ గురూజీ ఆశీస్సులతో శాంతి ఆశ్రమ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో దేవతామూర్తుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. రోజుకో రూపంలో అమ్మవారు దర్శనమిచ్చేలా ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు కార్యక్రమం నిర్వహించారు. కుంకుమార్చన తో పాటు మహా చండీ యాగాలు నిర్వహించగా విజయదశమిన వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దేవతామూర్తుల విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గురూజీతో కలిసి యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లోక కళ్యాణం , నీటి సమృద్ధి కోసం ఆదర్శమైన ఆలోచనతో ప్రజల సంక్షేమం కోసం పూజ్యశ్రీ హిమాలయ గురుజి వినుకొండ ప్రాంతంలో దేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని చేపట్టిన మహా చండీయాగం మంచి విషయం కలిగిన, ఎంతో గొప్పది అన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు గురూజీని కలవగా ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కి సన్మానించారు.

## అమ్మవార్లను దర్శించుకున్న కొవ్వలి



నరసాపురం, అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు గురువారం నియోజకవర్గంలోని పలు ఆలయాలను సందర్శించారు. ముందుగా ఆయన తెదేపా మండల అధ్యక్షుడు వాతాడి ఉమా తదితరులతో కలిసి నరసాపురం మండలం చినమైనవానిలంక గ్రామంలో కొలువై ఉన్న శ్రీకనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతారాంపురం కాలనీలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయాన్ని కొవ్వలి రామ్మోహన్ నాయుడు సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదుపరి మండలంలోని చిట్టవరం గ్రామం పెదపాలెంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రామ్మోహన్ నాయుడుకు ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఆయన వెంట తెదేపా నేతలు బర్రె మురళి, కోటిపల్లి గోపాలరావు, సంకు భాస్కర నాయుడు, చెక్కల సత్యదేవ్, పొన్నమండ మురళి, చామకూరి శ్రీనివాస్, చినిమిల్లి శేషారావు, ఆలయ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ అక్టోబర్ 06 (ప్రజాపాలన ప్రతినిధి)వినుకొండ నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం పోట్లూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి వద్దకు స్వయంగా వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ పథకాలు వచ్చాయా? లేదా? అని అగిడి తెలుకొని వారికి సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్ధి ని ప్రజలకు వివరిస్తూ, అలాగే గ్రామంలోని ప్రజలకు ఏమైన సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం నూతన భవన ప్రారంభోత్సవం, మరియు రైతు భరోసా కేంద్రం ను ప్రారంభించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు. కార్యక్రమం లో ఎంపీపీ, సర్పంచ్, నాయకులు, కార్యకర్తల, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని బలోపేతం చేస్తున్న బోల్లారామకృష్ణ కృషి అబినందనియం



జగ్గయ్యపేట అక్టోబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి:తెలుగు దేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్య దర్శి నారా లోకేష్ అమరావతి టు అరసవల్లి పాద యాత్రకు సంఘీభావంగా యువత ఆధ్వర్యంలో జగ్గ య్యపేట నుండి యాత్ర నిర్వహించినందుకు ప్రత్యే కంగా అభినందించి రాష్ట్ర రాజధానిగా అమరావతిని కొనసాగించాలని ప్రభుత్వంపై యువత ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని యువత కార్య క్ర మలను ముందుకు తీసుకెళ్లలని యువత ఆధ్వర్యం లో చురుకుగా పనిచేయాలని సూచించారు ప్రస్తుతం మూడేళ్ల పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని అ న్ని రంగాల్లో విఫలం చెందిన సంఘటనలను ప్రజల్లో తీసుకెళ్లాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు రా మకృష్ణ ఆధ్వర్యంలో వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తెలియజేయాలనీ కోరారు పార్టీ ప్రతిష్టకు మరియు రాజధాని అమరావతి ప్రాంతం వల్ల జరిగే ప్రయోజనాలను ప్రజల్లో మరింతగా ముందుకు తీసు కెళ్లాల్సిన అవసరం ఉందన్నారు ఈ సందర్భంగా బొ ల్లా రామకృష్ణ నారా లోకేష్ బాబుకి తాను పార్టీ తర ఫున నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు , వి జయదశమి సందర్భంగా నారా లోకేష్ కి బొల్లా రామ కృష్ణ శుభాకాంక్షలు తెలిపారు .

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ అక్టోబర్6 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని 14 వ వార్డులో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు గురువారం ప్రతి గ డప కు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ - ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి -సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ,అందుకే గడపగడపలో ప్రజల నుంచి విశేష ఆదరణ వస్తుందని తెలిపారు , సాంకే తిక సమస్యలతో అర్హులు ఎవరికైనా పథకాలు అం ద కపోతే వెంటనే సచివాలయంలో దరఖాస్తు చేసుకోవా లని సూచించారు , రైతు భరోసా, అమ్మఒడి ,వైఎస్ఆ ర్ చేయూత, ఆసరా ,విద్యార్థులకు విద్యా దీవెన, వస తి దీవెన , తదితర పథకాల అమలు చేస్తూ ఏ ము ఖ్యమంత్రి కి సాధ్యం కాని విధంగా జగన్ మోహన్ రె డ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారని కొనియాడారు ,రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప థకాలు ఇస్తున్నారన్నారు ,ఎన్నికల సమయంలో ఇ చ్చిన హామీలే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలతో ప్రజలకు లబ్ధి చేకురుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమే అన్నారు , టిడిపి హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ చేసేవారనివిమర్శించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యులు కో ఆప్షన్స్ సభ్యులు కమిషనర్, ఏఈ , వైఎస్ఆర్ కాం గ్రె స్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీ ర్లు , పాల్గొన్నారు.

## జనసేన మొగల్తూరు పట్టణ కమిటీ నియామకం



నరసాపురం, అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేనపార్టీ మొగల్తూరు పట్టణ కమిటీని నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ గురువారం ప్రకటించారు. జనసేన పార్టీ మొగల్తూరు పట్టణ అధ్యక్షుడిగా దూది బాబు, ఉపాధ్యక్షులుగా మాదిరెడ్డి బాలాజీ, వాటాల దుర్గారావు, కాసాని అశోక్, పుచ్చకాయల సురేష్, కడలి త్రిమూర్తులు, ప్రధాన కార్యదర్శులుగా అందే కొండ, చిగటపు నాగబాబు, మోటుపల్లి శివ శ్రీనివాస్, కొల్లాటి రాముడు, తణుకుల దుర్గాప్రసాద్, కార్యదర్శులుగా వీరా నరేష్, నల్లం సత్యనారాయణ, కర్రి భాస్కరరావు, లక్కు నాగశ్రీనివాస్, ఇంజేటి శ్యాంబాబు, బొమ్మిడి శ్రీను, వాసర్ల ఆంజనేయులు, అద్దంకి శ్రీను, నల్లి నాగరాజు, తోరం పద్మరాజు, సంయుక్త కార్యదర్శులుగా కడిమి రామకృష్ణ, వెలిది మల్లి, మోకా రాంబాబు, జంపా పవన్, కొల్లాటి బండియ్య, గురుజు తాతాజీ, చిలకలపూడి మన్మధరావు, పులపర్తి వీరబాబు, మోకా ఏడుకొండలు, వాటాల రామారావులను నియమించినట్లు జనసేనపార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రాణం ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు



గోకవరం అక్టోబర్ 6ప్రజాపాలన ప్రతినిధి:శ్రీ వీరభద్రుని గద్దె లో వెలసి ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి మహెూత్సవాలు సందర్భంగా అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరుగుతుంది. అమ్మవారిని రథం మీద ఊరేగిస్తూ గరగ నృత్యాలు, చిన్నపిల్లల కోలాటం, అమ్మవారి వేషధారణతో నవ దుర్గ నృత్యాలు, డప్పులతో కొమ్మలోల్ల వేషధారణలో మెయిన్ రోడ్డు మీదగా భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో వీరభద్రుడు గద్దె నుండి మెయిన్ రోడ్డు మీదుగా స్థానిక పంచాయతీ కార్యాలయం వరకు ఊరేగింపు జరిగింది. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారు బందో బస్తు నిర్వహించారు. రేపు ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ కనకనాగవరపమ్మ అమ్మవారి ముఖద్వార ప్రారంభోత్సవం

వేటపాలెం,అక్టోబర్ 06, ప్రజాపాలన : వేటపాలెం మండలం, రామన్నపేట పంచాయతీ, రామన్నపేట గ్రామంలో మెయిన్ రోడ్డు వద్ద, శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారి ముఖద్వారము దాతల సహకారంతో నిర్మించారు. ఆలయ చైర్మన్ అచ్చంశెట్టి భానుమూర్తి, ధర్మపత్ని రమాదేవి, ఆలయ ధర్మకర్త బండ్ల బాబు, ధర్మపత్ని జడ్పిటిసి బండ్ల తిరుమలాదేవి,ల సంయుక్త ఆధ్వర్యంలో,ముఖద్వారం





దాతలు, గ్రామ సేనాధిపతులు, పెద్దల ఆశీస్సులతో, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదుపరి వేటపాలెం జడ్పిటిసి బండ్ల.తిరుమలాదేవి ముఖద్వారాన్ని ప్రారంభించారు. అచ్చంశెట్టి భానుమూర్తి, రు. 1,75,000/–లు బండ్ల గౌరీ రత్నం, వారి కుటుంబ సభ్యులు రు.1,75,000/– లు ఆర్థిక సహకారం తో మరియు గ్రిల్ కంపెనీ వారు సంయుక్త సహాయం, సుమారు రు.7 లక్షల వ్యయంతో, ముఖ ద్వారము నిర్మించారు. మాజీ శాసనసభ్యులు ఆమంచి కృష్ణమోహన్, ధర్మపత్ని సుజాత, వారి కుమారులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సుమారు 1200 మంది భక్తులకు, దాతల సహాయ సహకారాలతో, భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సినీ నటుడు అజయ్ ఘోష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ సీతామహాలక్ష్మి , గుమ్మడి సుశీల, మాజీ ఎంపీటీసీ నరసింహ, పద్మజ, వార్డు మెంబర్ రామలక్ష్మి, రామన్నపేట పంచాయతీ ఉపసర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, దేవస్థానం ఈవో జీవీఎల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, తిమ్మసముద్రం దేవస్థానం ఈవో పోతుల శ్రీనివాసరావు, మాజీ ఉపసర్పంచ్ అక్కల నాగేశ్వర్ రెడ్డి మరియు గ్రామ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సంత బజారు శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ముగిసిన దసరా మహోత్సవ వేడుకలు

చీరాల, అక్టోబర్ 06, ప్రజాపాలన : చీరాల సంత బజారులోని శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో, శరన్నవరాత్రి ఉత్సవ వేడుక లు పూర్ణాహుతితో, అత్యంత ఘనంగా ముగిశాయి. గుంటూరు మాధవరావు, గుంటూరు ప్రభాకర రావు, గుంటూరు లక్ష్మీ నారాయణ



తదితర శరన్నవ రాత్రోత్సవ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో,నిత్యం శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి అభిషేకాలు, గాయత్రి హెూమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి, గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వాసవి సహస్రనామ కుంకుమార్చన, శ్రీ కుబేర మహాలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. దేవస్థానం వద్ద ఏర్పాటుచేసిన భారీ దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు, ప్రజలను భక్తి పారవశ్యంలో ముంచెత్తుతున్నాయి. చీరాల శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో, ప్రతిరోజు విశేష అలంకారంతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యుల సమిష్టి సహకారంతో, అత్యంత ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడంతో పాటు, పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు. దసరా నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా, దేవస్థానంలో జరుగుతున్న పూర్ణాహుతి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఆలయ కమిటీ అధ్యక్షులు గుంటూరు మాధవరావు**

విజయవంతంగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను నిర్వహించేందుకు, సహాయ సహకారాలు అందించిన, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు లకు ప్రత్యేకంగా శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ అధ్యక్షులు గుంటూరు మాధవరావు కృతజ్ఞతలు తెలిపారు. శరన్నవరాత్రోత్సవ కమిటీ సభ్యులందరి, సమిష్టి సహకారంతో, ఆలయ కమిటీ ప్రతినిధుల సమిష్టి కృషితో, దాతల,భక్తుల చేయూతతో, అమ్మవారి ఉత్సవాలను, దిగ్విజయవంతంగా నిర్వహించగలిగినందుకు, ఆనందంగా ఉందని, ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## కేంద్రరాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

**బహుజన బిల్డింగ్ వర్కర్స్అసోసియేషన్జిల్లాఅధ్యక్షులు బలరాం**





ప్రజాపాలన ప్రతినిధి: అన్నమయ్య జిల్లా:పీలేరు పట్టణంలోని బహుజన బిల్డింగ్ వర్కర్స్ కార్యాలయం నుండిబిల్డింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి చిత్తూరు జిల్లా బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బలరాం పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం పట్టణంలోని అంబేద్కర్, జ్యోతిరావు పూలే మహాత్మా గాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో బిల్డింగ్ వర్కర్స్ రంగంలో వేల మంది కార్మికులు అన్ని రకాలుగా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన లేక పోవడంతో పథకాలు సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని ఆ పథకాలకు అందరూ అర్హులే నని అన్నారు. అందుకు గాను కార్మికులు సమీపంలో ఉన్న లేబర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కార్మికులు గా గుర్తింపు పొందాలని అన్నారు. కార్మికులు ప్రమాదంలో గాయపడడం, ప్రమాదవశాత్తు చనిపోడం, సాధారణ మరణం,మహిళా కార్మికుల డెలివరీ లాంటి పథకాలు కార్మికులందరికి వర్తిస్తాయని అన్నారు. బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ సంఘంలో సభ్యులందరు పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, రసూల్, ప్రభాకర రాజు, రాజేంద్ర, రమణయ్య,షణ్ముగం, ఖాదర్ వల్లి,అల్లా బకష్, మస్తాన్, రెడ్డెప్ప, రామయ్య,శ్రీధర్, మోహిద్దీన్ బాషా,చిన్నమ్మ, సరోజమ్మ, పాల్గొన్నారు.

## అండగా ఉంటా.., అధైర్య పడవద్దు...: వైసిపి ఇన్చార్జ్ వెంకటేష్



చీరాల, అక్టోబర్ 06, ప్రజాపాలన : అండగా ఉంటా.., అధైర్య పడవద్దు..., అంటూ చీరాల విజయనగర్ కాలనీలో విద్యుత్ ఘాతంతో దుర్మరణం పాలైన విద్యుత్ కాంట్రాక్టు కార్మికుడు కాకాని శామ్యూల్ కుటుంబసభ్యులను, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంక టేష్ బాబు ఓదార్చారు. శ్యామ్యూల్ అంతిమయాత్రలో పాల్గొని, శ్యామ్యూల్ మృతదేహానికి కరణం వెంకటేష్ ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు తో కలిసి, మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అంద చేశారు. మరియు కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని తెలియజేస్తూ, అండగా ఉంటానని,అధైర్యపడవద్దని, వారికి భరోసా కల్పించారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి బెనిఫిట్ ని, త్వరగా అందిం చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చీరాల డీఎస్పీ శ్రీకాంత్ ని కలిసి,శామ్యూల్ యొక్క మృతికి సంబందించిన వివరాలు తెలుసుకొని, బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పాలేటి రామారావు, మున్సిపల్ చైర్మన్ జంజ నం శ్రీనివాసరావు, కాలనీ గ్రామపెద్దలు,ప్రజలు, వైస్సార్సీపీనాయకులు, మునిసిపల్ కౌన్సిల్లర్లు,వార్డు ఇంచార్జీలు, ప్రజలు పాల్గొన్నారు.

## జగన్ శాశ్వతముఖ్యమంత్రిగా ఉండాలని ప్రత్యేక పూజలు

చీరాల, అక్టోబర్ 06, ప్రజాపాలన : దసరా నవరాత్రి మహోత్సవ వేడుకల సందర్భంగా, చీరాల మండలం, ఈపురుపాలెం సిండికేట్ వీవర్స్ కాలనీలో జరిగిన కుంకుమ పూజల్లో, పద్మశాలీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోలి కుమారి ఆనందరావు పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిఎం.వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కలకాలం ముఖ్యమంత్రిగా కొనసాగాలని అమ్మవారిని వేడుకున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుకు, అవసరమైన నిధుల సమీకరణలో, ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అమ్మవారి కృప,



కరుణ కటాక్షా లు, ఎల్లవేళల ఉండాలని ఆకాంక్షించారు. సిండికేట్ వీవర్స్ కాలనీలో పడవల వెంకటేశ్వరరావు, కాలనీ కమిటి ఆధ్వర్యంలో, దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి 101మంది మహిళలు, కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజల్లో కాలనీ వాసులతో పాటు, ఈపూరుపాలెం గ్రామ మహిళలు,పండుగ వాతావరణం తలపించేలా, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్సీ పోతుల సునీత దంపతులు



వేటపాలెం, అక్టోబర్ 06, ప్రజాపాలన : వైయస్సార్ సిపి మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత,సురేష్ దంపతులు, వేటపాలెం మం డలం, రామన్నపేట పంచాయతీ, రావూరుపేట శివారులో వేంచేసియున్న, శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కు లు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతోటి వారిని ఆశీర్వదించారు. అదేవిధంగా ఆలయ చైర్మన్ అచ్చంశెట్టి భానుమూర్తి, వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలాదేవి, ఆలయ ఈవో కుమార్, ధర్మకర్తలు మహిళలు కలిసి, ఘనంగా స్వాగతం పలికి, మర్యాదపూర్వకం గా సన్మానించి,వారికి పట్టు వస్త్రాలు బహుకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భానుమూర్తి, వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలా దేవి, ధర్మకర్త బండ్ల బాబు వైయస్సార్సీపి మహిళ నాయకులు, గుమ్మడి సుశీల,మాజీ ఎంపీటీసీ పేరిశెట్ల పద్మజ, మూడో వార్డు మెంబరు రామన్నపేట బులసల రామలక్ష్మి, రేణుక, రాధాదేవి మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర మొబైల్స్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జ్యోతుల నెహ్రూ

గోకవరం అక్టోబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి : గోకవరం మండలం కొత్తపల్లి మెయిన్ రోడ్డు బస్ షెల్టర్ ఆవరణలో గురువారం సావాడ ధనుష్ రామ్ రెడ్డి,సావాడ జ్ఞానదీప్ రెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వెంకటేశ్వర మొబైల్ షాప్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని రిబ్బన్ కట్ చేసి షాపు ప్రారంభించారు. వీరు ప్రారంభించిన ఈ షాపు దిన దిన అభివృద్ధి చెంది మంచి వ్యాపార అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ



కార్యక్రమంలో గోకవరం మండల టిడిపి అధ్యక్షులు మంగరాతి రాము,రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు అడపా భరత్ కుమార్, కన్నబాబు,కామరాజుపేట గ్రామ సర్పంచ్ అడపా వెంకటరావు,ఈది అశోక్, మింది నరేంద్ర ఎస్ బాబు,నున్నం రాంబాబు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు దిండి రాజు,అడబాల సింగరయ్య, నున్నం నూకరాజు,సునీల్, ప్రేమ్, మింది నరేంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,కొత్తపల్లి గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## శారీరక,మానసిక వికాసానికి వ్యాయామం తప్పనిసరి: మాజీ సొసైటీ ప్రెసిడెంట్ దాసరి తమ్మన్న దొర



గోకవరం అక్టోబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి : శారీరక మానసిక వికాసానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలని మాజీ సొసైటీ ప్రెసిడెంట్ దాసరి తమ్మన్న దొర అన్నారు. గోకవరం కొత్తపల్లి మధ్య నూతనముగా ఏర్పాటు చేసిన సాయి ఫిట్నెస్ రూమ్ ను గురువారం మాజీ సొసైటీ ప్రెసిడెంట్ దాసరి తమ్మన్న దొర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని, దేహదారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి తప్పనిసరిగా వ్యాయామం చేయాలన్నారు. వ్యాయామం చేయడం వల్ల దేహదారుధ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు,మానసిక ప్రశాంతత తప్పనిసరిగా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## సెరిబ్రల్ పాల్సీ మానసిక వ్యాధి కాదు..శారీరక రుగ్మత మాత్రమే..

విజయవాడ: సరైన చికిత్సలు అందించడం ద్వారా సెరిబ్రల్ పాల్సీ రోగులకు సక్రమంగా నడిచేందుకు అవకాశం కల్పించవచ్చని ప్రముఖ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కె. దుర్గా నాగరాజు తెలిపారు.



వరల్డ్ సెరిబ్రల్ పాల్సీ డే పురస్కరించుకుని గురువారం సూర్యారావుపేటలోని అను హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ దుర్గా నాగరాజు మాట్లాడుతూ మెదడులోని కణజాలం దెబ్బతినడం వల్ల సెరిబ్రల్ పాల్సీ సమస్య ఏర్పడవచ్చని అన్నారు. కండరాలు బిగుతుగానూ, వదులుగానూ మారిపోవడం వల్ల సంబంధిత శరీర భాగాలు సక్రమంగా పనిచేయలేవని, మెదడులో దెబ్బతిన్న కణజాలం ఆధారంగా సెరిబ్రల్ పాల్సీ రుగ్మతను మూడు రకాలుగా విభజించారని చెప్పారు. రక్తపరీక్షలు, ఎక్స్–రేల ద్వారా సమస్యను గుర్తించడం సాధ్యం కాదని, బ్రెయిన్ ఎంఆర్ఐ స్కాన్ ద్వారా సెరిబ్రల్ పాల్సీని నిర్ధారించవచ్చని అన్నారు. సెరిబ్రల్ పాల్సీ అనేది మానసిక సమస్య కాదని, శారీరక రుగ్మత మాత్రమేనని డాక్టర్ దుర్గా నాగరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో అను హాస్పిటల్ వైద్యులు డాక్టర్ విశ్వేశ్వరరావు, పీడియాట్రిషియన్ డాక్టర్ శ్వేత, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ రమ్య, సెరిబ్రల్ పాల్సీ సమస్యతో బాధపడుతున్న పిల్లలు, వారి తల్లిదండ్రులు, సంరక్షకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## భీమాల శ్రీనుకు కొవ్వలి పరామర్శ



నరసాపురం, అక్టోబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న నరసాపురం, మొగల్తూరు మండలాల భవన నిర్మాణ కార్మికుల సంఘం కోశాధికారి భీమాల శ్రీనును నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు పరామర్శించారు. గురువారం పట్టణంలోని భీమాల శ్రీను నివాసంలో ఆయనను కొవ్వలి రామ్మోహన్ నాయుడు పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ నాయుడు వెంట తెదేపా నేతలు భోగి రడ్డి ముత్యం, పొన్నమండ మురళి, సందక సురేష్, గునిశెట్టి రామకృష్ణ, సంకు భాస్కర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలు ఎక్కడ ఉంటే మొబైల్ అన్న క్యాంటీన్ అక్కడ వుంటుంది




సత్తెనపల్లి ప్రజాపాలన :డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్టు మరియు ఇస్కాన్ ఫౌండేషన్ అధ్వర్యంలో డాక్టర్ కోడెల శివరామ్ నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా సత్తెనపల్లి రూలర్ మండలం కంకణాలపల్లి గ్రామం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారుఅన్న యన్.టి.ఆర్ ఆశయసాధన కోసం, శ్రీ నారా చంద్రబాబు నాయుడు సంకల్పం కోసం నిరుపేదలు నివసిస్తున్న చోట వారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచన తో ఈ రోజు సత్తెనపల్లి రూలర్ మండలం కంకణాలపల్లి గ్రామం లో డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇస్కాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా డాక్టర్ కోడెల శివరామ్ ఉచిత భోజనాలు వేర్పాటు చేశారునిరుపేదలు నివసిస్తున్న ప్రాంతంలో వారి దగ్గరకే వచ్చి ఉచిత భోజనాలు ఏర్పాటు చేసిన డాక్టర్ కోడెల శివరామ్ సేవలు అద్భుతం అని డాక్టర్ కోడెల శివప్రసాదరావు అభివృద్ధి చేస్తే, కోడెల శివరామ్ అన్న యన్టీఆర్ పేరుతో పేదలకు అన్నదానం చేస్తున్నారని భోజనాలు చేసిన ప్రజలు డాక్టర్ కోడెల శివరామ్ చల్లగా వుండాలని ఆశీర్వదిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మురికి కూపంగా గోకివాడ గ్రామం....



పిఠాపురం: ప్రజాపాలన ప్రతినిధి: పిఠాపురం మండలంలోని గోకివాడ గ్రామంలో వీధులన్నీ మురికికూపంగా తయారయ్యాయి. ఈ గ్రామంలో సిసి రహదారులు నిర్మాణం చేపట్టినా కాలువలు నిర్మాణం చేపట్టకపోవడంతో ఇళ్లల్లో వాడుకనీరు రోడ్లపైకి వచ్చి మురికి కూపాలుగా తయారవుతున్నాయి. ఫలితంగా దుర్గంధం వెదజల్లి దోమలు వ్యాప్తి చెంది స్థానికులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ రోగాలు భారిన పడుతున్నారు. ఎన్నో సార్లు అధికారులు, ప్రజాప్రతినిధులు వద్ద తమ మొరను వెల్లబోసుకున్న పట్టించుకోవడం లేదని, గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉందని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ గ్రామంలో మురికి కూపాలు తొలగించి పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని గోకివాడ గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన చిట్వేలి ఉపాధ్యాయులు :బాలరాజు దుర్గరాజు




అన్నమయ్య జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: :అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, ఉమ్మడి కడప జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నమయ్య మరియు కడపజిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జిల్లా పరిషత్ కార్యాలయం నందు బుధవారం రోజున జరిగింది. చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బాలరాజు దుర్గరాజు ని ఉత్తమ ఉపాద్యాయ అవార్డు కి ఎంపిక చేసి జడ్పీచైర్మన్, కలెక్టర్ ,ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, రాఘవ రెడ్డి సమక్షంలో శాలువా తో సన్మానించి, ప్రసంశ పత్రం ,మెమోంటో అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాయులు కృష్ణ మూర్తి ,ఉపాద్యాయ బృందం ,బోధనేతర సిబ్బంది మొదలగు వారు హర్షం వ్యక్తం చేసి,అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ పసుపుల రాజశేఖర్ ,నవీన్ కుమార్, కిరణ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దశమి రోజున పివీఎల్ ఆశీస్సులు కోరిన బలరాముడు దంపతులు....



ఉండి,ప్రజాపాలన ప్రతినిధి: మూడు రాజధానులే ముఖ్య ఉద్దేశ్యముగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా వెలివర్రు గ్రామంలో వేంచేసి ఉన్న గొల్ల పేరంటలమ్మ తల్లి ఆలయము నందు ఉండి నియోజక వర్గ వైసీపీ ఇంచార్జ్, డిసిసిబి చైర్మన్ పివీఎల్ నరసింహరాజు పత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలతో పాటు పాందువ్వ గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ సహాయ కార్యదర్శి తమ్మినేని యువసేన అరివెల్లి బలరాముడు దేవి దంపతులు పాల్గొన్నారు. అమ్మ వారిని దర్శించుకొని పివీఎల్ ఆశీస్సులు తీసుకున్నారు. ప్రతిపక్షాలు ఒక ప్రాంతం అభివృద్ధిని మాత్రమే కోరుకుంటున్నాయని వారి మనసులు మార్చాలని ఆ దేవతను కోరుకోని కొబ్బరికాయ కొట్టినట్లు బలరాముడు పేర్కొన్నారు. మా నాయకుడు జగన్ మోహన్ రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా రాష్ట్ర ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఎంతో జాగ్రత్తగా అడుగు ముందుకు వేసే వ్యక్తని ఆయన నిర్ణయానికి మేమందరం కట్టుబడి ఉన్నామని బలరాముడు అన్నారు.

## ప్రతిభ చూపిన ఉర్దూ మద్రసా విద్యార్థులకు బహుమతులు



బుచ్చి టౌన్ :ప్రజాపాలన ప్రతినిధి: బుచ్చిరెడ్డిపాలెం నగరంలోని ఖాజా నగర్లో మసీద్ ఏ ఆల్ –అమిన్ మసీద్ కు చెందిన ఉర్దూ మద్రసా లో విద్యార్థులకు హాఫిజ్ సాబ్ అహమద్ రజా, బచ్చే భాయ్ ఆధ్వర్యంలో ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్ద అల్లాబక్షు,వైస్ చైర్మన్ షాహుల్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ మాట్లాడుతూ సయ్యద్ ఇబ్రహీం బీబీజాన్ జ్ఞాపకార్థం ఉర్దూ మద్రాసా ను నిర్మించారని తెలిపారు. సాధారణంగా ఇస్లాం మతాన్ని అధ్యయనం చేయడానికి ఒక నిర్దిష్ట రకమైన మతపరమైన పాఠశాల లేదా కళాశాలను సూచిస్తుందని తెలియజేశారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి వాటిని వెలికి తీసేందుకు ప్రతిభా పోటిలు ఎంతో అవసరం అని అన్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో అక్తర్,మున్నీర్ భాష, కౌన్సిలర్ రహమత్, పఠాన్ మహబూబ్ బాషా,బాబు,యస్దానీ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన దసరా దేవి శరన్నవరాత్రులు



విజయవాడప్రజాపాలన ప్రతినిధి: :శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై రాష్ట్ర దేవాదాయధర్మాదాయ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఇంద్రకీలాద్రి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ అమ్మ దయతో ముఖ్యమంత్రికి మరింత బలం చేకూరి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగింపుకుతోడ్పడాలన్నారు. పది రోజులు పాటు శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించుకున్నామని, ఇందుకు తోడ్పాటును అందించిన రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, దేవాదాయ శాఖలు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు అమ్మ దర్శనానికి వచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రజల విస్తృత అభివృద్ధిని కాంక్షించి మూడు రాజధానుల ఏర్పాటుకు ఆలోచన చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాదును అభివృద్ధి చేసి లక్షల కోట్ల రూపాయలతో ఒకే ప్రదేశాన్ని అభివృద్ధి చేయడంతో రాష్ట్ర విభజన ద్వారా గుణపాఠంగా నేర్చుకున్నాం అన్నారు. ఇప్పుడు స్వార్థం, స్వలాభం కోసం వేల కోట్ల రూపాయలు సంపాదించాలనే దురుద్దేశంతో మూడు రాజధానులు వద్దు అని మాట్లాడుతున్నారన్నారు. గత పాలకులు స్వార్థం వదిలి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను కోరుకునే విధంగా మంచి ఆలోచన వారికి కలిగేలా అమ్మవారినికోరుకుంటున్నట్లు తెలిపారు. వ్యవసాయం దండగ అన్న ఇదే వ్యక్తి తర్వాత తప్పైందని ఒప్పుకోవడం జరిగిందని, అలాగే రాజధాని విషయంలో కూడా తప్పును గ్రహించి ఒప్పుకోవాలన్నారు. 150 కోట్ల రూపాయలతో ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసానని అమ్మవారి సమక్షంలో అబద్ధం చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉన్న భవనాలను పడగొట్టి, ఏడంతస్తుల మహా మండపం ఒకటి మాత్రమే నిర్మించే 150 కోట్ల రూపాయలు ఖర్చయిందనిచెప్తున్నారన్నారు. ముఖ్యమంత్రి అమరావతి రాజధాని కాదని చెప్పలేదని, అమరావతి శాసన రాజధానిగా ఉంటుందని చెప్పారని అన్నారు. దసరా టీవీ శరన్నవరాత్రులు. ఉత్సవాలువిజయవంతవానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు..

## విజయదశమి రోజున విజయవాడలో జనసేన పార్టీ లోకి జనసైనికులు చేరిక: పోతిన



విజయవాడ. ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీలోవిజయదశమి పర్వదినం నాడు జనసేన పార్టీలోకి. పెద్ద ఎత్తున యువతచేరికలు..న్యాయవాది శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ సభ్యులు.. తొత్తడి భరత్ తో పెద్ద ఎత్తున యువత కొత్తపేట కోమల సెంటర్ నందు. విజయవాడ నగర అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్. ఆధ్వర్యంలో జనసేన పార్టీలో కండువాలు కప్పి మహేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించినారు. కొంతమంది డివిజన్ అధ్యక్షులు స్ఫూర్తితో యువత మహేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో. చేరుకులు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ ఈ దసరా దేవి శరన్నవరాత్రులు చివరి రోజున విజయదశమి పండుగ సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ ఆశీస్సులతో జనసేన పార్టీ విజయం చేకూర్చాలని విజయదశమి రోజున జనసేన పార్టీలోకి యువతీ చేరుకులు ఇది జనసేన పార్టీ విజయానికి మొదటి మెట్టు అలాగే రానున్న రోజుల్లో జనసేన పార్టీ అధ్యక్షుడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గారి అభిమానులు జనసేన పార్టీ అధికారంలోకి తీసుకొచ్చి విధంగా కృషి చేస్తారని మహేష్అన్నారు.. ఈకార్యక్రమంలో ,బత్తుల వెంకటేష్ ,పొట్నూరి. శ్రీనివాసరావు, కొరగంజి. వెంకటరమణ,, రెడ్డిపల్లి. గంగాధర్,సింగనంశెట్టి .రాము, నగర అధికార ప్రతినిధి స్టాలిన్ శంకర్ ప్రధాన కార్యదర్శి మోబినా అమ్మవారి ధార్మిక సేవ మండల సభ్యులు తమ్మిన రఘు మరియు భారీ ఎత్తున పవన్ కళ్యాణ్. చిరంజీవి అభిమానులు. జనసైనికులు .పాల్గొన్నారు .

## ఎప్పుడూ ఒకే పార్టీ అధికారంలో ఉంటుందనుకోవడం మీ అవివేకం



ప్రజాపాలన ప్రతినిధి: .జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఇంచార్జి, రాష్ట్ర మహిళాలి అధ్యక్షురాలు, యలగాల నూకానమ్మ డిమాండ్..తూర్పుగోదావరి జిల్లా తుని నియోజకవర్గం మర్రివాడ గ్రమంలోలి యాదవుల కొన్ని కుటుంబాలను, అగ్రాకులాలలి వారు కాపు సామాజిక వార్గానికి చెందినవారు ఇబ్బంది. లిపెడుతూ, అధికార మదం తో భౌతిక దాడులకు దిగటం అత్యంత కిరాతకమైన లిచర్య. కిలాడి అప్పారావు. వైబోయిన కృష్ణ దుర్గా యాదవ్. కిలాడి రాజు. కిలాడి నాగదుర్గ. వీళ్ళలి మీద తరచుగా దాడులు జరుగుతున్నాయి. ఆడపిల్ల మీద దాడి చేశారు. ఇంతకన్నా దారుణం ఉంటుందా ,?..పోలీస్ కేసు పెట్టిన సరే మళ్ళీ మళ్ళీ,భౌతిక దాడులు చేస్తూ ఉంటేలి దానిని ఏమనుకోవాలి ? పోలీస్ వారు ఎందుకు పట్టించు కోవడంలేదులి పోలీస్ వారి నిర్లక్ష్యం వల్లనే ఈ రోజు కుదాలి దాడులకుదిగేరు పోలీస్ వారి సహాయ సహాకారంతో ఈదాడులు .జరుగుతున్నాయి అని బావించాలా ?. అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల అనుచర గణం యాదవ్ కుటుంబలపై భౌతిక. దాడులు,మారణాఆయుధలతో చంపబోవడం ఇళ్లమీదకి పోవడంలి పదిహేను రోజులు నుండి మూడు సార్లు దాడి చేస్తూ ఉంటే పోలీస్ వారు ఏమి చేస్తున్నారు? అక్కడ ఎమ్మార్వో ఆ ప్రాంతం ప్రజలు అందరికి తండ్రి సామానులు అన్న విషయం మరచి జేసీపీలి తీసుకొని అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యే మంత్రి,లి మెప్పుకోసం వాళ్ళ ఇంటిని కూల్చే ప్రయత్నం చేయటం, పోలీస్ వారు వారికి సహకరించడం దారుణం కాదా ? ఎప్పుడు ఒకే పార్టీ లిఅధికారం లో ఉంటుంది అనుకోవడం అవివేకం అన్న విషయం గుర్తించాలి..ఇది అరాచక పాలన కాదా? ఇది ప్రజాస్వామ్య దేశమేనా? అక్కడ ఉన్న పేద యాదవులకు జీవించే హాక్కు లేదా? దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలి ఈ..దౌర్జన్య దమన కాండను అపకపోతే రాష్ట్ర వ్యాప్తంగా యాదవులు బీసీలు ఏకమై..ఉద్యమిస్తాము. యలగాల. నూకానమ్మ అని హెచ్చరించారు.

## కవ్వింపులు ఆపని కిమ్ రెండు వారాల్లో ఆరు క్షిపణి పరీక్షలు..



ప్రజాపాలన ప్రతినిధి: ఉత్తర కొరియా కవ్వింపు చర్యలను ఏమాత్రం ఆపడంలేదు. గురువారం ఉదయం మరో రెండు స్వల్పశ్రేణి క్షిపణులను పరీక్షించింది. ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలు విషయం వెలుగులోకి రాగానే దక్షిణ కొరియా నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించింది. కవ్వింపు చర్యలకు బలమైన ప్రతిస్పందన ఉంటుందని ప్యాంగ్యాంగ్‌ను హెచ్చరించింది. ఇప్పటికే మంగళవారం నాడు జపాన్ నగరంపై నుంచి క్షిపణిని ప్రయోగించిన విషయం విదితమే. దీంతో ఐరాస భద్రతా మండలిలో అత్యవసర సమావేశానికి అమెరికా పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో ఉ.కొరియా చర్యలకు రష్యా, చైనాల నుంచి లభిస్తున్న రక్షణే కారణమని నిందించింది. దాదాపు రెండు వారాల వ్యవధిలో ఏకంగా ఆరు సార్లు క్షిపణి పరీక్షలను నిర్వహించినట్లైంది. జపాన్ పై నుంచి క్షిపణి పరీక్షకు ప్రతిస్పందనగా బుధవారం జపాన్–దక్షిణ కొరియా యుద్ధ విన్యాసాలు నిర్వహించాయి. వీటిని అమెరికా పూర్తిగా సమర్థించింది. నిషేధిత క్షిపణి పరీక్షలతో ఈ యుద్ధ విన్యాసాలను ఏమాత్రం పోల్చలేమని పేర్కొంది. అమెరికా భారీ ఎత్తున నౌకాదళ ఆయుధాలను కొరియా ద్వీపకల్పానికి తరలించింది. దీనిలో భాగంగా అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ రోనాల్డ్ రీగన్, దాని స్ట్రైక్ గ్రూప్‌ను జపాన్ సముద్రానికి పంపింది. దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్స్ దీనిపై స్పందిస్తూ.. ఇదొక అసాధారణ చర్య అని పేర్కొన్నారు. ఉత్తర కొరియా నుంచి వచ్చే ఎటువంటి ముప్పునైనా నిర్ణయాత్మక శక్తితో ఎదుర్కొంటామన్నారు. అమెరికా, దక్షిణ కొరియాలతో యుద్ధం వస్తే అణ్వాయుధాలు ప్రయోగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ జులైలో కొరియన్ యుద్ధం 69వ వార్షికోత్సవం సందర్భంగా హెచ్చరించిన సంగతి తెలిసిందే. ప్రత్యర్థులు కొరియా ద్వీపకల్పాన్ని యుద్ధం అంచులోకి నెడుతున్నారని కిమ్ అప్పట్లో ఆరోపించినట్లు గురువారం జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి. తమ సైనిక దళాలు ఎలాంటి యుద్ధానికైనా సిద్ధంగా ఉన్నాయని ప్రకటించారు.

## చెన్నూరు రోడ్డు విస్తరణ పనులకు సర్వే చేపట్టిన మున్సిపల్ అధికారులు...



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: :బుచ్చిరెడ్డి పాళెం నగరంలో అభివృద్ధి అంచెలంచెలుగా శరవేగంగా జరుగుతుంది. నగరంలో పెరుగుతున్న జనాభా విస్తరిస్తున్న పట్టణం, పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను దష్టిలో పెట్టుకొని శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి,చైర్ పర్సన్ మోర్ల సుప్రజ సహకారంతో చెన్నూరు రోడ్డు విస్తరణ చేపట్టాలని నిర్ణయించారు. ఈ రోడ్డు విస్తరణలో భాగంగా ఇదివరకే నోటిసులు అందజేసారు. గతంలో స్థానిక వ్యాపారస్తులతో కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి రోడ్డు విస్తరణలో అపోహలు సందేహలపై ఎన్నోసార్లు చర్చలు సమావేశాలు నిర్వహించారు. వైయస్సార్ విగ్రహం నుంచి మలిదేవి కాలువ వరకు పోలిస్ స్టేషన్ మీదుగా బైపాస్ వరకు సుమారు ఒకటిన్నర కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ నిర్మించనున్నారు. దీనికి సంబంధించి రోడ్డు 60 నుంచి 65 అడుగుల వెడల్పు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే చాలా వరకు ట్రాఫిక్ సమస్యలు పరిష్కారమవుతాయి. వైయస్సార్ విగ్రహం నుంచి మలిదేవి కాలువ,మండల రెవెన్యూ కార్యాలయం, పార్క్, పోలిస్ స్టేషన్, గ్రంథాలయం, వెలుగు కార్యాలయం, రాజుపాలెం బైపాస్ కు వెళ్లే ప్రధాన రహదారి పాదచారులు, వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఈ రోడ్డులో విస్తరణ పనులు చేపట్టేందుకు స్థానిక వ్యాపారులు షాపులు,స్థిర నివాసాలు, శాస్వత భవనాలు నిర్మాణాలు ఉండటంతో రోడ్డు వెడల్పు, విస్తరణ పనులకు ఆటంకం కలిగే పరిస్థితి ఏర్పడింది. అయితే వ్యాపారులు షాపుల యాజమాన్యం స్వచ్ఛంద సహకారంతో ఈ సమస్యకు పరిష్కారం సుగమం చేసింది. ఈ నేపథ్యంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చైర్ పర్సన్ మోర్ల సుప్రజ ప్రోద్బలంతో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి శ్రీకారం చుట్టారు. చెన్నూరు రోడ్డు విస్తరణకు అవసరమైన ప్రాథమిక చర్యలు చేపట్టాలని నగర ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రోడ్డు నిర్మాణానికి అవసరమైన సర్వే ప్రారంభించారు. .

## ఘనంగా పోలంరెడ్డి జన్మదిన వేడుకలు



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: : కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి జన్మదిన వేడుకలను బుచ్చిరెడ్డి పాళెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గాడ్ పాధర్ విజయంతో మెగా అభిమానుల్లో నూతనోత్సాహం..



రావులపాలెం ప్రజాపాలన ప్రతినిధి: :మెగా స్టార్ చిరంజీవి హీరోగా నటించిన గాడ్ ఫాదర్ మూవీ ఘన విజయం సాధించడంతో మెగా అభిమానుల్లో సంబరాలు నెలకొన్నాయి విజయదశమి పండుగ రోజున భారీ అంచనాలతో విడుదలైన గాడ్ పాధర్ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను అభిమానులను అలరించింది ఈ సినిమా విజయంతో మెగాఅభిమాని రాచకొండ సతీష్ ఆద్వర్యంలో రావులపాలెంలోని స్థానిక అక్షర థియేటర్ వద్ద బుధవారం సాయంత్రం అభిమానులు సందడి చేశారు ముందుగా బాణా సంచాను పేల్చి భారీ కేకును ఏర్పాటు చేశారు కాపు ఉద్యమ నేత .సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల రామకృష్ణ, మెగా అభిమాని రాచకొండ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కేకు కటింగ్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా ఆకుల. రాచకొండ మాట్లాడుతూ కష్ట పడి స్వయంకృషితో ఎదిగిన శిఖరం మెగాస్టార్ చిరంజీవి అని కొనియాడారు ఆయన అభిమానులకు ఒకే రోజున రెండు పండగలు వచ్చాయని ఒక పక్క విజయదశమి పండుగ మరో పండుగ గాడ్ ఫాదర్ సినిమా అని అన్నారు చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ ఒక సందేశాత్మక చిత్రాన్ని తీసి మంచి విజయం సొంతం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇప్పుడున్న ఈ వ్యవస్థలమీద సందేశాన్ని ఇవ్వడం జరిగిందన్నారు ఈ సినిమా ద్వారా ప్రజలకు,యవతకు మంచి సందేశాన్ని ఇవ్వడంతో యువత ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దూలి సిద్దు,బాను ప్రకాష్,కాకుమళ్ళ నాని,కాకుమళ్ళరాము,మెర్ల దుర్గ, మెర్ల సంజు,మద్దిరెడ్డి పణీంద్ర,రాంబాబు,ఉప్పల సాయి,యర్రంశెట్టి రాజేష్,ప్రిన్స్ నందా, గంధం వెంకటసాయి,సంహితతేజా,దేగల సాయి,అధిక సంఖ్యలో మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలియా భట్ బేబీ షవర్ సందడే సందడి



తనదైన నటప్రతిభ అందచందాలతో ప్రపంచవ్యాప్తంగా వీరాభిమానుల్ని సంపాదించుకుంది ఆలియా భట్. కెరీర్ లో వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఈ ఒక్క ఏడాదిలో వరుసగా మూడు విజయాలు అందుకుని అజేయంగా కెరీర్ ని పరుగులు పెట్టిస్తోంది. ప్రతిష్ఠాత్మక ఆర్.ఆర్.ఆర్- గంగూభాయి కథియావాడి- డార్లింగ్స్ చిత్రాల్లో ఆలియా నటించింది. ఇవన్నీ ఘనవిజయం సాధించాయి. ఇదే ఏడాది తన భర్త రణబీర్ కపూర్ తో కలిసి నటించిన బ్రహ్మాస్త్ర బాక్సాఫీస్ వద్ద చక్కని వసూళ్లను సాధించిందని బాలీవుడ్ ట్రేడ్ చెబుతోంది. వీటన్నిటినీ మించి ఆలియా ఇప్పుడు వేరొక సెలబ్రేషన్ లో ఆనందోత్సాహంలో తేలియాడుతోంది. ఆలియా భట్ త్వరలోనే మామ్ కాబోతోంది. నిన్నటి సాయంత్రం ఆలియా బేబీ షవర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. రణబీర్ తల్లి నీతూ కపూర్ తన ఇన్స్టాగ్రామ్ కథనాలలో అలియా బేబీ షవర్ ఈవెంట్ నుండి ఫోటోలు వీడియోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. ఈ ఫోటోల్లో రణబీర్ తో పాటు అలియా భట్- నీతూ కపూర్- కరిష్మా కపూర్- శ్వేతా బచ్చన్- అలియా తల్లి సోనీ రజ్దాన్- నితాషా నందా- రిమా జైన్- అనిస్సా మల్హోత్రా హైన్ - షమ్మీ కపూర్ భార్య నీలా దేవి తదితరులు ఉన్నారు. 'బ్లెస్సింగ్స్ ఎన్ థాంక్స్" అనే క్యాప్షన్ తో నీతూ కపూర్ మరో ఫోటోని షేర్ చేసింది. అందులో రణబీర్ - కరిష్మా - రిమా జైన్ తదితరులు ఉన్నారు. రిద్ధిమా ఇన్ స్టాగ్రామ్ లో బేబీ షవర్ నుండి ఫోటోలను షేర్ చేసి 'మమ్మీ టు బి'.. 'డాడీ టు బి' అని క్యాప్షన్ ఇచ్చింది.

వివాహ వేడుక జరిగిన చోటే ఈ సందడి..!

అలియా భట్ -రణబీర్ కపూర్ తమ మొదటి బిడ్డ కోసం ఎదురుచూస్తున్న ఆనంద క్షణాలివి. తమ తాజా చిత్రం బ్రహ్మాస్త్ర విజయం సాధించడం ఈ జంటకు ఆనందోత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఇంతలోనే బుధవారం నాడు బేబీ షవర్ను నిర్వహించారు. ఈ బేబీ షవర్ కోసం ఈ జంట ముంబైలోని 'వాస్తు' గృహానికి వచ్చారు. ఇక్కడే ఈ జంట వివాహం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి బ్రహ్మాస్త్ర కు దర్శకత్వం వహించిన అయాన్ ముఖర్జీ కూడా హాజరయ్యారు. ఆలియా సన్నిహితులు అనుష్క రంజన్- ఆకాంక్ష రంజన్ కూడా హాజరయ్యారు. అలియా భట్ స్నేహితురాలు ఆకాన్షా రాంజాన్ కపూర్ కూడా తన ఇన్ స్టాగ్రామ్ కథనాలలో కొన్ని ఫోటోలను షేర్ చేయగా వైరల్ అయ్యాయి.

## 'గాడ్ ఫాదర్' రేంజ్ ని తమన్ తగ్గించాడా?



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటించిన 'గాడ్ ఫాదర్' హిట్ తాక్ తో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. సినిమాకి పబ్లిక్ టాక్ సహా పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మరోసారి మెగాస్టార్ దెబ్బకి బాక్సాఫీస్ షేక్ అయిపోవడం ఖాయమంటూ అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆచార్య తో ఎదురైనా ప్లాప్ లెక్కలన్నింటిని గాడ్ ఫాదర్ సరి చేస్తాడని టాక్ వినిపిస్తుంది. బాస్ నట విశ్వరూపానికి ప్రేక్షకాభిమానులు ఫిదా అవుతున్నారు. ఈ సినిమాతో దర్శకుడు మోహన్ రాజా అగ్ర దర్శకుల సరసన నిలబడటం ఖాయమంటూ కామెంట్లు పడుతున్నాయి. మొత్తానికి గాడ్ ఫాదర్ సౌండింగ్ అన్నిరకాలు గట్టిగానే వినిపిస్తుంది. అందరూ అన్ని రకాలు గా సమన్యాయం చేయడంతోనే గాడ్ ఫాదర్ ప్రేక్షకుల్లో నిలబడగలిగింది. మరి సినిమాలో లోపాలేమైనా ఉన్నాయా? అంటే అంతా సంగీత దర్శకుడు థమన్ వైపు వేలెత్తి చూపిస్తున్నారు. నేపథ్య సంగీతం పరంగా థమన్ విశ్వరూపం చూపినప్పటికీ మ్యూజికల్ గా సంగీత ప్రియులకు అంతగా కనెక్ట్ కాలేదని టాక్ వినిపిస్తుంది. థమన్ ఆ ఒక్క పని కూడా పర్ఫెక్ట్ గా చేసి ఉంటే గాడ్ ఫాదర్ నెక్స్ట్ లెవల్లో ఉండేదంటూ డీలా పడుతున్నారు. సినిమాలోని 'థార్ మార్ ఠక్కర్ మార్' పాట మినహా మిగిలిన పాటలు ఏమంత కిక్ ఇవ్వలేదని ఫీడ్ బ్యాక్ వస్తుంది. రోలింగ్ క్రెడిట్స్ అస్సలు క్యాచీగా లేవంటున్నారు. టాలెంటెడ్ కంపోజర్ పాటలపై కూడా ఎక్కువ దృష్టి పెట్టి మరింత బెస్ట్ అవుట్ ఫుట్ వచ్చేదని అభిప్రాయపడుతున్నారు. 'భీమ్లా నాయక్' లాంటి సూపర్ హిట్ ఆల్బమ్ ఇస్తే గాడ్ ఫాదర్ రేంజ్ నెక్స్ట్ లెవెల్ కి వెళ్లి ఉండేదంటున్నారు. త్రివిక్రమ్..బోయపాటి సినిమాలకు ఎలాంటి మ్యా జిక్ సంగీతం అందించారో? అదే మ్యాజిక్ చిరు విషయంలోనూ రిపీట్ చేసి ఉంటే? థమన్ రేంజ్ మరోలా ఉండేదంటూ కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. అక్కడక్కడా కొన్ని కాపీ ట్యూన్స్ పడ్డాయని వినిపిస్తుంది.

## బాస్ ఈజ్ బ్యాక్! కొరటాల సవాల్ ని స్వీకరించారా?



ఆచార్య డిజాస్టర్ రిజల్ట్ మెగా ఫ్యామిలీని మెగాభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసిన సంగతి తెలిసిందే. కొరటాల శివ లాంటి అపజయమెరుగని దర్శకుడి నుంచి ఇలాంటి డిజాస్టర్ ని ఎవరూ ఊహించలేదు. దాంతో కొరటాలపై నేరుగానే చిరు అభిమానులు ట్రోలింగ్ మొదలు పెట్టారు. అయితే ఏదైనా సినిమా జయాపజయాలకు రకరకాల కారణాలుంటాయన్నది జగమెరిగిన సత్యం. ఈ సినిమా స్క్రిప్ట్ దశ లో అలాగే చిత్రీకరణలోనూ కొన్ని పొరపాట్లు జరిగాయని కూడా ప్రచారం సాగింది. ఇకపోతే ఇప్పుడు కొరటాల ముందు బిగ్ ఛాలెంజ్ ఉంది. ఆచార్య లాంటి డిజాస్టర్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ పాజిటివ్ నోట్ తో స్టార్టయ్యింది. ఈ సినిమా కి క్రిటిక్స్ నుంచి ప్రశంసలు దక్కాయి. గాడ్ ఫాదర్ విజయం దిశగా దూసుకెళుతోందని మెగాభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గాడ్ ఫాదర్ కి పాజిటివ్ టాక్ స్ప్రెడ్ అయ్యింది. దీంతో చిరు అభిమానులు సోషల్ మీడియాలో 'బాస్ ఈజ్ బ్యాక్' అనే ట్యాగ్ ని ట్రెండ్ చేస్తున్నారు. ఆచార్య భారీ డిజాస్టర్ ని గుర్తు చేస్తూ కొరటాలపై మరోసారి విరుచుకుపడుతున్నారు. "జయం మోహన్ రాజా వంటి చిన్న దర్శకుడు చిరంజీవిని ఎలా చూపించాడో చూడండి. ఇదీ మన మెగాస్టార్ నుంచి ఆశించేది. మీరు ఆచార్యతో చేసినది పూర్తిగా స్క్రాప్. బహుశా మీరు రాజా నుండి ఒకట్రెండు పాఠాలు నేర్చుకోవాలి" అని మెగా అభిమాని ఒకరు ట్వీట్ చేశారు. అయితే కొరటాల లాంటి స్టార్ రైటర్ కం డైరెక్టర్ ఈ ఛాలెంజ్ ని ధీటుగానే తీసుకుంటారనడంలో సందేహం లేదు. జూనియర్ ఎన్టీఆర్ తో తదుపరి చిత్రాన్ని బ్లాక్ బస్టర్ చేయడం ద్వారా దీనికి సమాధానమిస్తారు. ఎన్టీఆర్ 30ని వీలైనంత త్వరగా సెట్స్ పైకి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఈ చిత్రంతో అతడు మరోసారి జనతా గ్యారేజ్ ని మించిన హిట్టు ఇవ్వాల్సి ఉంటుంది. అది మాత్రమే మెగాభిమానుల ప్రశ్నలకు సరైన సమాధానం అవుతుంది. అన్ని ట్రోలింగ్స్ కి ఒకటే సమాధానం అతడు సిద్ధం చేయాలి.

# బాలయ్యతో రావిపూడి జెట్ స్పీడ్ టార్గెట్!



నందమూరి బాలకృష్ణ ఆరుపదుల వయసులోకి వచ్చినా కూడా ఇంకా ఏమాత్రం స్లో కావడం లేదు. ఆయన వయసు పెరుగుతున్న కొద్ది వేగం కూడా ఇంకా ఎక్కువగా పెరుగుతుంది అనిపిస్తోంది. ఎందుకంటే ఒకవైపు సినిమాలు చేస్తూనే మరొకవైపు టాక్ షో తో కూడా బిజీ అవుతూ ఉండడం విశేషం. ఇప్పటికే గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఒక మాస్ యాక్షన్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ దాదాపు తుది దశకు చేరుకుంది. మరి కొన్ని కీలకమైన సన్నివేశాలు పూర్తి చేస్తే 107వ ప్రాజెక్ట్ కు గుమ్మడికాయ కొట్టేస్తారు. ఇక ప్రాజెక్టుకు సంబంధించిన కీలక షెడ్యూల్ ఇటీవల పూర్తయిన వెంటనే బాలయ్య బాబు అన్ స్టాపబుల్ షోను మొదలుపెట్టిన విషయం తెలిసిందే. అప్పుడే ప్రమోషన్స్ హడావిడి కూడా మొదలైపోయింది. ఇక త్వరలోనే ఆ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూట్ కూడా మొదలు కాబోతోంది. అయితే ఈ ప్రాజెక్టులతో బిజీగా ఉండగానే బాలయ్య అనిల్ రావిపూడి దర్శకత్వంలో కూడా మరొక కొత్త సినిమాను మొదలు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే దర్శకుడు అనిల్ బాలయ్య బాబు కోసం పూర్తిస్థాయిలో కథను మొత్తం సిద్ధం చేశాడు. మళ్ళీ మధ్యలో ఎలాంటి ఇబ్బంది రాకుండా పక్క ప్రణాళికతోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేయబోతున్నారు. ఒక విధంగా ఇటీవల కాలంలో బాలయ్య బాబు అంత వేగంగా ఏ సినిమా షూటింగ్ ను పూర్తి చేయనంత స్పీడులో అనిల్ రావిపూడి ప్రాజెక్టును ఫినిష్ చేసే విధంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. బాలయ్య బాబు 108 వ ప్రాజెక్టుగా తెరపైకి రాబోతున్న ఈ సినిమా టైటిల్ కూడా త్వరలోనే అనౌన్స్ చేయనున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించిన రెగ్యులర్ షూట్ నవంబర్లో మొదలుపెట్టబోతున్నారు. ఇక కేవలం నాలుగు నెలల్లోనే సినిమా షూటింగ్ మొత్తం పూర్తయ్యేలా ప్లాన్ అయితే చేసుకుంటున్నారు. ఇక ఏప్రిల్ లేదా మే నెలలో సినిమాను విడుదల చేయాలని కూడా ఒక టార్గెట్ సెట్ చేసుకున్నట్లు తెలుస్తోంది. మరి ఈ ప్లాన్ ఎంతవరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

## శ్రీనువైట్లకు ఊపిరి పోస్తున్న హీరో ఎవరు?



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శ్రీనువైట్ల కెరీర్ డైలమా గురించి తెలిసిందే. కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్లు తెరకెక్కించిన వైట్ల ఇటీవల అప్స్ అండ్ డౌన్స్ ని చవి చూశాడు. ఈ సందిగ్ధం నుంచి బయటపడాలంటే విజయమే ఆయుధం. ఒకే ఒక్క హిట్టు కొట్టి అతడు అన్నిటినీ అధిగమించాలని కలలుగంటున్నాడు. తాజాగా అతడు దసరా వేళ తన లైఫ్ లో ఒక కొత్త మలుపు గురించి వెల్లడించాడు. టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో గోపీచంద్ తో కలిసి సినిమాని ప్రారంభిస్తున్నానని శ్రీను సోషల్ మీడియాల్లో వెల్లడించారు. గోపిచంద్ ఇటీవల మారుతీ దర్శకత్వం వహించిన పక్కా కమర్షియల్తో ఆశించినంత విజయం అందుకోలేకపోయాడు. ప్రస్తుతం లక్ష్యం రూపంలో బ్లాక్ బస్టర్ ఇచ్చిన శ్రీవాస్ తో ఒక ప్రాజెక్ట్ చేస్తున్నాడు. గోపీచంద్ తదుపరి శ్రీనువైట్లతో కలిసి నటించనున్నాడని కొంతకాలంగా పుకార్లు వినిపిస్తున్నా ఇప్పటికి దర్శకుడు స్వయంగా దీనిని ప్రకటించారు. శ్రీనువైట్ల- గోపీచంద్ ల కాంబినేషన్ పై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. దూకుడు- రెడీ- వెంకీ- దుబాయ్ శీను వంటి చిత్రాలకు పనిచేసిన రచయిత గోపి మోహన్ ఈ చిత్రంతో భాగం కానున్నారు. గోపిమోహన్ తో శ్రీనువైట్ల అసోసియేషన్ ప్రతిసారీ సక్సెసైంది. దీంతో ఈ మూవీపై అంచనాలు పెరిగేందుకు ఆస్కారం ఉంది. మిగిలిన వివరాలు అతి త్వరలో వెల్లడిస్తారు.

## భారీ ప్రాజెక్ట్స్ కోసం చేతులు కలిపిన అగ్ర నిర్మాణ సంస్థలు..!




తెలుగు సినిమా ఇప్పుడు దేశ వ్యాప్తంగా సత్తా చాటుతున్న నేపథ్యంలో.. మన ఫిల్మ్ మేకర్స్ అంతా అదే స్థాయిలో సినిమాలు రూపొందించడానికి కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా రెండు లేదా అంతకంటే ఎక్కువ అగ్ర నిర్మాణ సంస్థలు చేతులు కలుపుతున్నాయి. అయితే ఇప్పుడు లేటెస్టుగా టాలీవుడ్ లోని ప్రముఖ నిర్మాణ సంస్థలు రెండు భారీ చిత్రాల కోసం జతకడుతున్నాయి. తెలుగు చిత్ర పరిశ్రమలో ఎన్నో దశాబ్దాలుగా నిర్మాణంలో ఉన్న సురేష్ ప్రొడక్షన్స్ మరియు గతేడాది ప్రొడక్షన్ లోకి దిగిన ఏషియన్ గ్రూప్ ఇప్పుడు నిర్మాణ భాగస్వాములుగా మారుతున్నారు. వీరితో పాటుగా రానా దగ్గుబాటి మరియు పుస్కూర్ రామ్ మోహన్ రావు కూడా కలుస్తున్నారు. వీరంతా కలిసి రెండు ప్రాజెక్ట్ లు చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు. నేడు దసరా సందర్భంగా డి సురేష్ బాబు యొక్క సురేష్ ప్రొడక్షన్స్ - రానా కు చెందిన స్పిరిట్ మీడియా మరియు సునీల్ నారంగ్ పుస్కూర్ రామ్మోహన్ రావు యొక్క శ్రీ వెంకటేశ్వర సినిమాస్ తమ అసోసియేషన్ ను అధికారికంగా ప్రకటించారు. ఈ రెండు చిత్రాల వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని నిర్మాతలు తెలిపారు. "రాబోయే 2 చిత్రాల సంయుక్త నిర్మాణం కోసం డి.సురేష్ బాబు - రానా దగ్గుబాటి - సునీల్ నారంగ్ మరియు పుస్కూర్ రామ్మోహన్ రావు తమ తమ నిర్మాణ సంస్థలైన సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - స్పిరిట్ మీడియా మరియు శ్రీ వెంకటేశ్వర సినిమాస్ %బూూ (ఏషియన్ గ్రూప్) సహకారాన్ని ప్రకటించడానికి సంతోషిస్తున్నాము. ఈ సినిమాలకు సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. సినిమాస్ లో కలుద్దాం" అని ప్రకటనలో పేర్కొన్నారు.

## పొన్నియిన్ సెల్వన్1" పై కమల్ ప్రశంసలు



సెప్టెంబర్ 30, 2022 న విడుదలై, మావెరిక్ ఫిల్మ్ మేకర్ మణిరత్నం దర్శకత్వం వహించిన పొన్నియిన్ సెల్వన్1 బాక్సాఫీస్ వద్ద తన దూకుడు ను కొనసాగిస్తోంది. ఈ పీరియాడిక్ డ్రామా ఓవర్సీస్ లో కూడా భారీ హిట్ ను సాధించింది. తాజా వార్త ఏమిటంటే, విక్రమ్ మరియు కార్తీలతో కలిసి ఉలగనాయగన్ కమల్ హాసన్ గత రాత్రి పొన్నియిన్ సెల్వన్1 చూశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించారు. అలాగే సినిమా గ్రాండ్ సక్సెస్ అయినందుకు గాను నటీనటులకి, సాంకేతిక నిపుణులకి కమల్ అభినందనలు తెలిపారు. పొన్నియిన్ సెల్వన్లో విక్రమ్, కార్తీ, ఐశ్వర్యారాయ్ బచ్చన్, త్రిష, జయం రవి తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. మద్రాస్ టాకీస్ మరియు లైకా ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ బిగ్గీకి ఆస్కార్ అవార్డు విజేత ఎఆర్ రెహమాన్ సౌండ్ట్రాక్లను అందించారు.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com